CHAITHANYA RATHAM TUESDAY 14 FEBRUARY 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

తాడేపల్లిలో సిఎం నివాసానికి కూతవేటు దూరంలో బాలిక హత్య షాక్‌కు గురిచేసింది. కంటిచూపులేని బాలికను వేధించటమే కాకుండా, దారుణంగా హతమార్చడం దిగ్భ్రాంతి కలిగించింది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# పాదయాత్రతో వైసీపీకి అంతిమయాత్ర

**- యువగళం సభలో లోకేష్ వెల్లడి**



- మైకు తప్ప ఏం పీక్కోగలరు?
- జగన్‌కు బంపరాఫర్ ఇచ్చిన లోకేష్
- యువతను నిలువునా మోసం చేసిన జగన్
- టిడిపి అధికారంలోకి రాగానే అన్నిసమస్యలకు పరిష్కారం

యువగళం పాదయాత్రతో వైసీపీకి అంతిమయాత్ర మొదలయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం కు వస్తున్న స్పందన చూసి జగన్‌కు లండన్ మందులు సైతం పనిచేయటంలేదని ఆయన ఎద్దేవ చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం చినరాజకుప్పంలో జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. లోకేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తన పాదయాత్రను ఆపడానికి వెయ్యి మంది పోలీసులు, 20 మంది ఎస్సైలు, 10 మంది సీఐలు, 6 గురు డీఎస్పీలను పంపాడని చెప్పారు. నా పేరు లోకేష్, నేను నక్సలైట్ కాదని పోలీసు సోదరులకు చెప్పానన్నారు. నా ముందు 30 జీపులు, డ్రోన్ కెమెరాలు, ఇంటెలిజన్స్ ఉన్నారు. కొందరు పోలీసులు వచ్చి ఒక డ్రోన్ ఎగురేస్తారు.ఈ వీడియోలు అమరావతిలో కూర్చున్న రఘురామిరెడ్డి, జగన్ రెడ్డి చూస్తారు. నా సౌండ్ వెహికల్ ఆపారు. నా స్టూల్ లాక్కున్నావు, అయినా తగ్గేదేలేదని స్పష్టం చేశారు. సీఎంగా ఉన్న జగన్ రెడ్డి తన మైకు తప్ప ఏమీ పీకలేకపోయారని విమర్శించారు. అయ్యా జగన్ రెడ్డి మీరు పది ఫెయిల్. మీకే ఇంత తెలివి ఉంటే స్టాన్ ఫోర్డ్ లో చదివిన నాకు ఎంత తెలివి వుందో తెలుసుకో అని ధ్వజమెత్తారు. జగన్ నా మైక్‌ను

15లో

# నాయకుడంటే... చంద్రబాబే!



- చంద్రబాబు హయాంలోనే పారిశ్రామికాభివృధి
- యువతకు ఉద్యోగాల పండుగ
- నాడు తెలంగాణ నుంచి ఎపికి
- నేడు ఏపీ నుంచి ఇంకెక్కడికో
- ఆందోళన కలిగిస్తున్న పారిశ్రామిక తిరోగమనం

'నాయకుడు' అంటే అధికారం చలాయించేవాడు కాదు. భావితరాల గురించి ఆలోచించి, వారి భవిష్యత్ ను నిర్మించే వాడే అసలైన 'నాయకుడు' అని చంద్రబాబు నాయుడు ఆ పదాన్ని పునర్నిర్వచించారు. రాష్ట్రంలోని యువతలో అసహనం రోజురోజుకూ అధికమవుతోంది. మరోవైపు వారిలో రాష్ట్రభవిష్యత్ పట్ల ఆందోళనా చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు రూపొందించిన 'విజన్' డాక్యుమెంట్ లు యువతలో భవిష్యత్ పట్ల భరోసా నింపాయి. అభివృద్ధి అనేది కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణ సాధ్యం చేసి చూపించారు. 2014 లోనే పదిహేనేళ్ళ పాటు రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికను చంద్రబాబు రూపొందించారు. అయితే 2019లో చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. చంద్రబాబు అధికారానికి దూరం కావటం కాదు. రాష్ట్రానికి అభివృద్ధి దూరమయింది. దీంతో పాటు చంద్రబాబు రూపొందించిన 'విజన్' ను పూర్తిచేసే అవకాశం చేజారిపోయింది. దీనివల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరవయ్యాయి. ఆ ప్రభావం రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ పై పడిన పరిస్తితి ఇప్పుడు స్పష్టంగా కానవస్తోంది. రాష్ట్రం వేతనాలు సైతం సకాలంలో ఇవ్వలేని పరిస్థితి, అప్పుల కుప్పగా మారటం వంటివి భవిష్యత్ పట్ల ఆందోళనను మరింత అధికం చేసేవిధంగా వున్నాయి.

తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, వాటిద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 5 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. ఆయా పరిశ్రమలన్నీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో నెలకొల్పటంతో సమగ్రాభివృద్ధికి మార్గం ఏర్పడింది. ఈ పరిణామం అప్పట్లో తెలంగాణ ప్రభుత్వానికి సైతం కలవరం కలిగించింది. తెలంగాణలో నెలకొల్పేందుకు సిద్ధమైన కియా మోటార్స్, ఆపిల్ వంటి కంపెనీలు చంద్రబాబు 'విజన్' పట్ల ఆకర్షితమై, వాటి దృష్టి ఏపీ వైపు మళ్లించాయి. చంద్రబాబు లోని నాయకత్వ సమర్ధతకు నిదర్శనంగా ఇటువంటి సంఘటనలు ఎన్నో వున్నాయి. ప్రస్తుతం పరిస్తితి అందుకు పూర్తి విరుద్ధంగా వుంది. పారిశ్రామికవేత్తలు ఏపీవైపు చూడటం మాట అటుంచి, ఎపిలో వున్నవారు సైతం పొరుగు రాష్ట్రాలకు పారిపోయే పరిస్థితులు కళ్ళముందు

2లో




# 'మాఫియా'లపై ఉక్కుపాదం మోపుతాం

**నారా లోకేష్ హెచ్చరిక**



టిడిపి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గ్రావెల్, మట్టి ఇసుక మాఫియా లపై ఉక్కుపాదం మోపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా చినరాజకుప్పం లో నగరి నియోజకవర్గ నాయకుడు కోదండయ్య సోమవారం లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. నగరి నియోజకవర్గం లో అభివృద్ధి పేరుతో ఎపి ఐ ఐ సి ద్వారా ఎస్సీ, ఎస్టీ భూములు లాక్కుంటున్నారని, గ్రావెల్, మట్టి, ఇసుక మాఫియాలు చెలరేగిపోతున్నాయని కోదండయ్య లోకేష్ కు చెప్పారు. చిత్తూరులో యునివర్సిటీ, ఆరోగ్య విశ్వవిద్యాలయం, టీచింగ్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. అంగన్వాడీ,

2లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 18వ రోజు




## 13-02-2023

**విత్తలతడుకు, నారాయణవరం మండలం, సత్యవేడు నియోజకవర్గం (చిత్తూరు జిల్లా)**

**కళ్లుండీ చూడలేని, చెవులుండీ వినలేని ఈ ముఖ్యమంత్రి మనకు అవసరమా?**

ఈరోజు చినరాజకుప్పం నుంచి నగరి నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభించే ముందు ప్రసారమాధ్యమాల్లో వచ్చిన ఒక వార్త నన్ను కలచివేసింది. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలో ఎస్తేర్ రాణి అనే దివ్యాంగురాలైన సోదరిని గంజాయి మత్తులో ఉన్న ఒక మానవమృగం అత్యంత ఘోరంగా నరికి చంపాడన్న వార్త తెలుసుకొని షాక్ కు గురయ్యాను. ఇంతటి ఘోరం జరిగినా స్పందనలేని ముఖ్యమంత్రి ఉంటే ఎంత? పోతే ఎంత? ఏడాదిన్నర క్రితం ఓ చెల్లిపై కామాంధులు గ్యాంగ్ రేప్ చేసినా ఇప్పటికీ చర్యలు లేవు. అభివృద్ధి చేతగాని సిఎం రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చేశారు, ఆ మత్తులో యువత నేరాలకు తెగబడుతున్నారు. గంజాయి అరికట్టండి మహాప్రభో అని డిమాండ్ చేసిన వాళ్లపై దాడులు చేయడంలో జగన్ రెడ్డి పోలీసులు చూపే అత్యుత్సాహం... మత్తుపదార్థాల స్మగ్లర్లపై చూపి ఉంటే ఎస్తేర్ రాణి లాంటి కొందరి అక్కచెల్లెళ్ల ప్రాణాలైనా నిలబడేవి. కళ్లుండీ  చూడలేని, చెవులుండీ బాధితుల ఆర్తనాదాలు వినలేని జగన్ లాంటివాడు సిఎంగా ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం. చినరాజకుప్పంలో నగరికి చెందిన కొందరు స్థానికులు నన్ను కలిసి ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రోజా చేస్తున్న నిర్వాకాలను కళ్లకు కట్టారు. తన కుటుంబసభ్యులను షాడో ఎమ్మెల్యేలుగా పెట్టుకొని నగరి నియోజకవర్గంలో డైమండ్ రాణి చేస్తున్న అరాచకాలు అన్నీఇన్నీ కావు. ఇసుక నుంచి ఎర్రచందనం వరకు, గ్రావెల్ నుంచి గ్రానైట్ వరకు అన్నింటా జబర్దస్త్ ఆంటీ కుటుంబసభ్యులే కీలకపాత్ర వహిస్తున్నారు. విజయపురం మండలం, శ్రీహరిపురం, కోశలనగరం, పాతార్కాడు గ్రామంలో రోజా డైరెక్షన్ లో గ్రావెల్ తవ్వి పక్క రాష్ట్రానికి పంపిస్తున్నారు. వడమాలపేట మండలం కాయం రెవెన్యూలో పేదలకు పట్టాలు ఇచ్చే ప్రాంతంలోనూ గుట్టను చదును చేసి అక్కడున్న మట్టిని అమ్ముకున్నారు. పాదిరేడులో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సుమారు 400 ఎకరాలు సేకరించారు. ఒక్కో రైతుకు ఎకరాకు రూ.19 లక్షల నుండి రూ.20 లక్షల పరిహారం అందిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ.2.50 లక్షల చొప్పున 40 మంది రైతుల నుండి కోటి రూపాయలు వసూలు చేశారు. నగరి నియోజవర్గంలోని ఐదు మండలాలను విభజించి వడమాలపేట, నిండ్ర, పుత్తూరును అన్న రాంప్రసాద్ రెడ్డికి, విజయపురం మండలాన్ని కుమారస్వామిరెడ్డికి,  నగరి మండలాన్ని భర్త సెల్వమణి తమ్ముడికి పంచేశారు. రోజా భర్తతో కలసి నగరికి ఐదురుగురు షాడో ఎమ్మెల్యేలు ఉన్నారు. ల్యాండ్ కబ్జాలు జబర్దస్త్ గా చేస్తున్నారు. రోజా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే గ్రానైట్, గ్రావెల్ క్వారీ యజమానులు 40 శాతం వాటా ఇవ్వాలని బెదిరించడంతో వారు తమవల్ల కాదని పరారైపోయారు. కోసలనగరం వద్ద 30 ఎకరాలు, వడలమాటపేట టోల్ గేటు వద్ద 55 ఎకరాలు, వైజాగ్ రిషికొండ వద్ద ఎకరా కబ్జా చేశారు.  రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి ఇసుక, గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పక్కరాష్ట్రాలకు పంపుతున్నారు. అవినీతి సొమ్ముతో ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్ వెళ్తూ ఎంజాయ్ చేస్తున్న మంత్రికి ఇక్కడి ప్రజలు పడుతున్న కష్టాలు మాత్రం పట్టడం లేదు. రోజా ఎమ్మెల్యే అయినప్పటినుంచి నగరి ప్రజలకు కష్టాలు, కన్నీళ్లే మిగిలాయి. ఇక్కడ చేనేతలు పడుతున్న ఇబ్బందులపై ఆమె ఎందుకు దృష్టి పెట్టడం లేదు? చినరాజకుప్పంలో సిపిఐ నగరి నియోజవర్గ నేత కోదండయ్య నన్ను కలిసి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. నగరిలో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చొరవచూపాలి. నగరి నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో ఎపిఐఐసి ద్వారా ఎస్సీ, ఎస్టీల భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో గ్రావెల్ మట్టి, ఇసుక మాఫియాలను అరికట్టాలని కోరాడు. పుత్తూరు 19వ వార్డుకు చెందిన కృష్ణకుమార్ పాదయాత్ర దారిలో నన్ను కలిశారు. మా ఇళ్లు కొండ ప్రాంతంలో ఉన్నాయి. తాగడానికి మంచినీళ్లు లేవు. నీటి సౌకర్యం కల్పించండని మంత్రి రోజాను అడిగితే.. మిమ్మల్ని అక్కడ ఎవరు ఇల్లు కట్టుకోమన్నారని తూలనాడిందని వాపోయాడు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఈ అరాచక ప్రభుత్వం భూస్థాపితమై చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రావడం ఖాయం. టిడిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమాల జోడెడ్లబండి నగరితోపాటు యావత్ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగులు తీయిస్తుందని యువగళం సాక్షిగా రాష్ట్రప్రజలకు నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం

## పాదయాత్ర షెడ్యూల్

14-2-2023 (మంగళవారం)

సత్యవేడు నియోజకవర్గం, చిత్తూరు జిల్లా

**ఉదయం**

8.00: విత్తలతడుకు (నారాయణవరం మండలం) విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం.

8.15: వెదురు కళాకారులతో ముఖాముఖి సమావేశం.

9.35: గోవిందప్ప కండ్రిగలో స్థానికులతో మాటామంతీ.

10.15: అరణ్యం కండ్రిగలో దాసరి, పద్మశాలి సామాజికవర్గీయులతో సమావేశం.

11.10: కృష్ణంరాజుల కండ్రిగలో స్థానికులతో మాటామంతీ.

11.55: తుంబూరులో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం

12.25: ఐఆర్ కండ్రిగలో భోజన విరామం.

**సాయంత్రం**

2.30: పలమనగళంలో ముస్లిం మైనారిటీలతో ముఖాముఖి.

5.00: కీలపూడి (పిచ్చాటూరు మండలం)లో బహిరంగసభలో ప్రసంగం.

6.00: కీలపూడి విడిది కేంద్రంలో బస.

# నాయకుడంటే.... చంద్రబాబే!

(మొదటిపేజీ తరువాయి)

సాక్షాత్కరిస్తున్నాయి. చంద్రబాబు హయాంలో వచ్చిన లులూ వంటి కంపెనీలు ఏపిలో తమ కార్యకలాపాలను నిలిపివేసుకొని, తరలిపోవటమే అందుకు నిదర్శనం.

చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల జాబితాను ఒకసారి పరిశీలిస్తే యువత భవిత పట్ల చంద్రబాబుకు ఎంతటి నిబద్ధత వున్నదీ అర్థమవుతోంది. కియా మోటార్స్, ఇసుజు, హీరో మోటోకార్ప్, భారత్ ఫోర్జ్, కల్యాణి స్టీల్, అశోక్ లేల్యాండ్, బ్రేక్స్ ఇండియా, కృష్ణా, అనంతపురం జిల్లాలలో భారత్ ఎలెక్ట్రానిక్స్, ఎస్సెల్ ఇన్ఫ్రా కు సంబందించి చిత్తూరు, విశాఖలలో రెండు యూనిట్స్, కోకో పవర్, పెట్రోనెట్ ఎల్ ఎన్ జి, లాంగి, సోలారెన్యూ, హారోన్, టర్బైన్స్, డి ఆర్ డి ఓ యూనిట్, దివిస్, రెడ్డీస్, అరబిందో ల్యాబ్స్, ఫైజర్, బ్రిటిష్ ఆసియా, బర్జర్ పెయింట్ పరిశ్రమలు నెలకొల్పారు.

అదేవిధంగా ఫ్లోరా సిరామిక్స్, చెట్టినాడు సిమెంట్, ఆమోద్ ట్రైమెక్స్, రాంకో సిమెంట్, అల్ట్రాటెక్, రెడ్కోన్ ట్యూబ్స్, జైరాజ్ ఇస్పాత్, శాంతిరామ్ కెమికల్స్, డెక్కన్ కెమికల్స్, పెవర్ ప్రొడక్ట్స్, జైన్ ఇరిగేషన్, మోటాలేజ్, కోకాకోలామ్ అంబుజా ఎక్స్పోర్ట్స్, గోద్రేజ్ ఆగ్రోనేట్, పెప్సీ, కెల్లాగ్స్, బ్రిటానియా వంటివి ఏర్పాటయ్యాయి. ఎంపిఎల్ స్టీల్, వెల్సన్ రెన్యువబుల్స్, తారకేశ్వర వస్త్రాలు, నిషా డిజైన్, ఎస్ ఏ ఆర్ డెనిమ్, షాహీ గ్రూప్ గార్మెంట్స్, కె జి ఐ ట్రౌజర్స్, మోహన్ స్పింక్స్, మైక్రోమాక్స్, సెల్కాన్, ఫాక్స్కాన్, జియోమీ, లావా, కార్బోన్ మొబైల్స్, థెర్మాక్స్ పరిశ్రమలు స్థాపించారు. వీటి ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. విద్యావంతులైన యువకులు రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఆలోచన చేయాల్సిన పరిస్థితులు నెలకొని వున్నాయి. దేశ, లేదా రాష్ట్ర భవిష్యత్ నిర్మాణం యువకుల వల్లనే సాధ్యమవుతుంది. దీన్ని దృష్టిలో వుంచుకొని విశాల దృక్పథంతో రాష్ట్ర భవిష్యత్ పరిరక్షకులు ఎవరనే దిశగా వారి ఆలోచనలు సాగుతుండటం శుభపరిణామమే. వర్తమాన పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలనే దృఢ సంకల్పం నేటి యువతలో ప్రస్ఫుటం అవుతోంది.

# జగన్ సిఎం పదవికి అనర్హుడు

## నారా లోకేష్ ధ్వజం



శాంతి భద్రతలను గాలికి వదిలేసి పోలీసుల్ని, విపక్షాలపై కక్ష సాధింపులకు వాడుతున్న జగన్‌కు సిఎంగా కొనసాగేందుకు అర్హత లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సొంత బాబాయిని చంపేసి, తల్లి, చెల్లిని తరిమేసిన జగన్ ప్రజల ప్రాణాలు కాపాడుతారనుకోవటం భ్రమే నన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ జగన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కళ్లుండి అన్యాయాలు చూడలేని జగన్, చెవులున్నా బాధితుల ఆర్తనాదాలు వినలేని జగన్ , సిఎం కావటం దౌర్భాగ్యమన్నారు. సిఎం ఇంటి సమీపంలోనే కళ్ళు లేని ఒక యువతిని  గంజాయి మత్తులో వున్న నరరూప రాక్షసుడు అత్యంత ఘోరంగా నరికి చంపేస్తే స్పందనలేని సిఎం వుంటే ఎంత? పోతే ఎంత? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని గంజాయి అడ్డా చేసావు, యువత మత్తులో నేరాలకు తెగబడుతున్నారు, గంజాయి అరికట్టండి అని డిమాండ్ చేసిన వాళ్లపై చేసే దాడులు, గంజాయి స్మగ్లర్లపై చేసివుంటే ఎస్తేరు రాణి వంటి అంధ యువతుల ప్రాణాలైనా నిలిచేవన్నారు. మీ ఇంటి దగ్గర యువతి గ్యాంగ్ రేప్ కేసులో నిందితులను ఇప్పటికీ పట్టుకోలేదు అని మీకు తెలుసా సిఎం గారూ అని లోకేష్ ప్రశ్నించారు.

## 'మాఫియా'లపై ఉక్కుపాదం మోపుతాం

(మొదటిపేజీ తరువాయి)

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. వ్యవసాయ మోటార్లను మీటర్లు బిగింపు అడ్డుకోవాలని, మునిసిపల్, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,సిపిఎస్ రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని, మరమగ్గాల కార్మికులకు తమిళనాడు తరహాలో రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలని వివిధ కారణాలతో రద్దు చేసిన పెన్షన్ లను పునరుద్ధరించాలని ఆయన లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆ సమస్యలన్నింటిపైనా లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నగరి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న అన్నిసమస్యలు పరిష్కరించగలనని హామీ ఇచ్చారు. జగన్ కు కూల్చడం తప్ప కొత్త పరిశ్రమలు తీసుకురావటం తెలియదన్నారు.

చైతన్యరథం

ఆంధ్రరాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుంది. రాష్ట్రంలో నూతన పరిశ్రమలు, అభివృద్ధి చెందక యువతకు, ప్రజలకు పనుల్లేక ఇతర రాష్ట్రాకు కూలీలుగా తరలి వెళ్ళిపోతున్నారు.

– శ్రీమతి కోళ్ల లలిత కుమారి,మాజీ శాసనసభ్యురాలు



https://www.telugudesam.org/

# పుట్టుకతోనే జగన్‌ది నేర చరిత్ర : బుద్ధ నాగ జగదీశ్వరరావు



పుట్టుకనుండి నేర చరిత్ర కలిగిన జగన్ రెడ్డి 11 సిబిఐ కేసులు 7 ఈడీ కేసులు 13 పోలీస్ స్టేషన్ కేసులు 158 స్టే పిటిషన్లు 320 హాజరు మినహాయింపు పిటిషన్లు కలిగి 16 మాసాలు జైలు కూడుతున్న వ్యక్తికి నేరాలు ఘోరాలు చేయడంలో ఆ ధ్యడని చేయడంలో చేయించడంలో వీరికి వెన్నతో పెట్టిన విద్య అని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వర రావు ఘాటుగా విమర్శలు చేశారు. ఇటువంటి నేర చరిత్ర కలిగి ఉన్న వ్యక్తి రాజకీయంగా ఎన్నికల్లో గెలవడానికి సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్యకు పథక రచన చేసి ఉంటారన్నది తన అభిప్రాయమని సి.బి.ఐ కిచ్చిన వాంగ్మూలంలో వివేక అల్లుడు నార్రాడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొనడం ఈ కేసుకు పూర్తి బలం చేకూరుస్తుందని నాగ జగదీష్ అన్నారు. వివేక హత్య జరిగిన రోజు సాక్షి టీవీలో గుండె పోటుగా చిత్రీకరించడంలో సాక్షి యాజమాన్యం భారతి రెడ్డి ప్రోత్సాహంతో రోజంతా విస్తృత ప్రచారం చేశారని హత్యను ప్రతిపక్షాలపై నెట్టి రాజకీయ లబ్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు పై అబద్ధ ప్రచారాలతో నారాసర రక్త చరిత్ర ప్రచారం చేసిన వ్యక్తులకి ఇప్పుడు జగనాసుర రక్త చరిత్ర సిబిఐ ద్వారా తేటతెల్లమవుతుందని నిజం నిలకడ మీదే తేలుతుందని సాక్షాత్తు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రెడ్డి తన నిజాయితీని నిరూపించుకోవడానికైనా పారదర్శకంగా సిబిఐకి సహకరించి సొంత చిన్నాన్న హత్యకు కారకులైన దోషులను శిక్షించడానికి సహకరించాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సిబిఐ విచారణకు డిమాండ్ చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సిబిఐ విచారణ అక్కర్లేదని జగన్ రెడ్డి మాట్లాడటం ఆయన రెండు నాలుకల ధోరణి కి నిదర్శనమని నాగ జగదీష్ అన్నారు. వివేకానంద రెడ్డి కుమార్తెసునీత రెడ్డి స్వయాన అన్నయ్యగా ముఖ్యమంత్రి ఉన్న జగన్ రెడ్డి వల్ల నాకు న్యాయం జరగదని సుప్రీంకోర్టులో ఈ కేసును కర్ణాటక గాని తెలంగాణకు గాని బదలా యించాలని చెల్లెలు మొరపెట్టు కోవడం ద్వారా హత్య కేసు తెరవెనుక సూత్ర ధారులు ఎవరో ఏమిటో అర్థమవుతుందని నాగ జగదీష్ అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి సిబిఐ విచారణలో వివేక హత్య జరి గిన రోజు విషయం తెలుసుకుని 6 గంటల సమయంలో వెళ్లానని చెప్పిన అవినాష్ రెడ్డి సిబిఐ కాల్ డేటా ప్రకారం మూడు గంటల సమయంలో నవీన్ అనే వ్యక్తి ఫోన్ ద్వారా భారతి రెడ్డికి జగన్ రెడ్డితో మాట్లాడినట్లుగా సిబిఐ దర్యాప్తులో రుజువయిందని ఏది ఏమైనా వివేక హత్య కేసులో ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ కు సహకరించి జగన్ రెడ్డి నిజాయితీ నిరూపించుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం : ఆరేటి మహేష్



ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం చేతగాక, వైసీపీ నాయకులు చేతగాని దద్దమ్మల్లా బూతులు మాట్లాడు తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ అన్నారు.హాఫ్ టికెట్ గాళ్ళకు వైసిపి అధికార ప్రతినిధులుగా వేషం వేయించి ప్రతిపక్ష నాయకులపై బూతులు తిట్టమని ఊర కుక్కలను చేసి వదులుతుంది. రాష్ట్ర సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితుల పైన అవగాహన లేని పనికిమాలిన వారే వ్యక్తిగత విమర్శలు చేస్తారు.గ్రామ సచివాలయ ఉద్యోగాలను తీశారు సర్వీసు రూల్స్‌ను మరిచారు. ప్రభుత్వ ఉద్యోగులుగా చేరి మూడున్నర ఏళ్లు గడుస్తున్నా , ఇంతవరకు బదిలీలకే దిక్కులేదు. జీవో నెంబర్ 146 తెచ్చి అమలు చేయడం చేతగాక, గ్రామ సచివాలయ ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సచివాలయ ఉద్యోగులను తీసివేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారు.వాలంటీర్ల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటూ జీతాలను కూడా సకాలంలో అందించడం చేతగాని పనికిమాలిన ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరం. మెగా డీఎస్సీ తీస్తానని పాదయాత్రలో మోసపూరిత హామీలు ఇచ్చి గడచిన మూడున్నరేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో వాలంటీర్ల ద్వారా అయిదవ తరగతి చదువుకున్న అనర్హులకు కూడా ఓటు హక్కు కల్పించేలా చేశారు.దొంగ, నకిలీ ఓట్ల ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవాలనుకుంటున్న వైసీపీకి విద్యావంతులే తగిన బుద్ధి చెప్పాలి. ప్రభుత్వ టీచర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికల విధులకు దూరంగా ఉంచారు. ఎన్నికల విధులకు టీచర్లు దూరంగా ఉంటేనే ఇంకా ఎక్కువ మంది ఓటర్లను ప్రభావితం చేసి ప్రభుత్వానికి సరియైన బుద్ధి చెబుతారు. విద్యాభివృద్ధి అంటే నాణ్యమైన విద్యను బోధించడం కాదు , గోడలకు రంగు లేసి అవినీతి సొమ్మును వెనకేసుకోవడమే అని వైసిపి క్రొత్త నిర్వచనం చెబుతుంది.

# సమన్వయంతో పనిచేసి పార్టీని గెలిపించుకుందాం : బుద్ధా వెంకన్న



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర జోన్ 1 పరిశీలకులు మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ బుద్ద వెంకన్న ఈరోజు ఉదయం పార్లమెంట్ కార్యాలయం విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ బుద్ద నాగ జగదీశ్వరరావు వెంకన్నకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శ్రీశ్రీశ్రీ నూకాంబికి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి పార్టీని గెలిపించుకుందామని అన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పీలా గోవింద సత్యనారాయణ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు మాడుగుల నియోజవర్గ ఇన్చార్జ్ శ్రీ పివిజి కుమార్ తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేగి పరమేశ్వ రరావు బొడ్డేడ జోగినాయుడు సురే సతీష్ కుప్పిలి జగన్ బొడ్డేడ మురళి గుర్రాల వాసు డి వి అప్పా రావు సాలాపు నాయుడు మారిశెట్టి శంక్రరావు డివివి అప్పారావు పెంటకోట చంద్రరావు దొడ్డి జగదీ ష్ మల్ల గణేష్ కాండ్రేగుల సత్యనారాయణ బుద్ద భువనేశ్వర్రావు విల్లూరి రమణబాబు సురేంద్ర మల్ల శంకర్ల పద్మలత సబ్బవరపు గణేష్ సిమ్మిటి తదితరులు పాల్గొన్నారు.

## శృంగవరపుకోటలో కోళ్ల లలిత కుమారి రచ్చబండ కార్యక్రమం



శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు గారి ఆధ్వర్యంలో 3వ, 4, 5వ వార్డుల ఏరియాలలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముగా దేశంలోనే మొదటి వరుసలో వుండే చేసినా సీఎం జగన్ రెడ్డి చేతకానితనం వల్లే రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు తెచ్చుకుంటారనీ అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఈ నాలుగు సంవ్సరాలుగా రాష్ట్రంలో నూతన పరిశ్రమలు, అభివృద్ధి చెందక యువతకు, ప్రజలకు పనులు లేకపోవడము వలన రాష్ట్రాన్ని విడిచి ఇతర రాష్ట్రాలకు వలస కూలీలుగా తరలివెళ్లి పోతున్నారని అన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

సిబిఐ రంగంలోకి రావడం వల్ల ఎవరైతే వివేకానందరెడ్డి హత్య కేసులో ఉన్నారో ఒక్కొక్కటిగా బయటకు వస్తుంది. రాజకీయ లబ్ధి కోసం చిన్నాన్నే చంపిన నేర చరిత్ర జగన్‌కే సొంతం.

– అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎమ్మెల్యే



# వివేకానంద హత్యకేసును ఛేదించడంలో జగన్ ప్రభుత్వం విఫలం : బండారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వంత బాబాయి వివేకానంద రెడ్డి హత్య కేసును ఛేదించడంలో విఫలమయ్యారని సత్యానంద రావు విమర్శించారు. వాడపాలెంలో టిడిపి సమన్వయ కమిటీ, ముఖ్య నేతలు కలిసి సత్యానందరావు 'జగనాసుర రక్తం చరిత్ర' పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెల్లెలు శ్రీమతి డా సునీతా రెడ్డి, తన తండ్రి మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీసులు, అధికారులు ఛేదిస్తారనే నమ్మకం తమకు లేదని అందుకే తన తండ్రి హత్య కేసును పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలనీ కోరి సుప్రీంకోర్టు ద్వారా కేసును పక్క రాష్ట్రానికి బదిలీ చేసుకున్నారని సత్యానందరావు గుర్తు చేశారు. దీన్ని బట్టి చూస్తే జగన్ ప్రభుత్వం పై వారికి ఉన్న నమ్మకం తేట తెల్లమైనదని అన్నారు. గుండెకు స్టెంట్ వేయించుకొని చికిత్స పొందుతున్న 70 ఏళ్ళు పైబడిన పెద్ద మనిషి వివేకానందరెడ్డిని 2019 మార్చి 15 రాత్రి 1 గంట నుండి 3 గంటల మధ్య కిరాత కంగా హత్య చేశారని. వివేకా గృహం లోకి ప్రవేశించిన నరహంతకులు ఆయన ముఖం పై పిడిగుద్దులు గుద్దడంతో పాటు ఛాతి మీద 7 సార్లు కొట్టారని ఆ తరువాత గొడ్డలి వేటు వేశారని రక్తపు మడుగులో కొట్టు మిట్టాడుతున్న వివేకాతో బలవంతంగా తన డ్రైవర్ ప్రసాద్ చంపబోయాడు అతన్ని వదిలి పెట్ట వద్దు అంటూ ఉత్తరం రాయించి సంత కం పెట్టించారని, ఆ తరువాత బెడ్ రూమ్ నుండి బాత్ రూమ్ వరకు లాక్కెళ్లి కిరాతకం గా హతమార్చారని చెబుతున్న దోషులను ఎందుకు పట్టుకో లేక పోతున్నారు. వివేకా నంద రెడ్డి హత్యకు ప్రధాన కారణం కడప ఎంపీ టికెట్ ప్రధాన కారణం అని సీబిఐ చార్జిషీట్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# చంద్రబాబు పర్యటనకు మద్దతు : రాజపూడి వైసిపి కార్యకర్తలు

**జ్యోతుల నెహ్రూను కలిసి త్వరలో టిడిపిలో చేరతామని ప్రకటన**



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజపూడి గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు కుంచె అల్లివేణి, చింత అప్పలరాజు, బండి రాజబాబు తదితరులు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 15, 16 తేదీల్లో జగ్గంపేట నియోజకవర్గం పర్యటనకు సంపూర్ణ మద్దతు తెలియజేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూని కలిసి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తల పి. నాని, బి. రాజబాబు, పి. బుచ్చిబాబు, జె. చందు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనకు భారీ ఏర్పాట్లు

అనపర్తి నియోజకవర్గంలో 17వ తారీఖున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో బహిరంగ సభ ప్రదేశాలను పరిశీలిస్తున్న జోన్ -2 ఇంచార్జ్,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఉపముఖ్యమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కె. ఎస్. జవహర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనంతరం ప్రత్తిపాటి, నిమ్మకాయల, జవహర్,నల్లమిల్లి మీడియా సమావేశం ఈ నెల 15,16,17 తేదీలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారు. ఫిబ్రవరి 15,16 తేదీలలో జగ్గంపేట, పెద్దాపురం నియోజకవర్గాలను పూర్తి చేసుకుని, 17వ తేదీన అనపర్తి నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఫిబ్రవరి 17వ తారీఖున మధ్యాహ్నం 2.30 గంటలకు సామర్లకోటలో బయల్దేరి వేట్లపాలెం, మేడపాడు, పెద్ద బ్రహ్మదేవం మీదుగా ఇల్లపల్లి జోడు నాదాల తూము వద్దకు చేరుకుంటారు. అక్కడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ బైక్ ర్యాలీతో స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి బిక్కవోలు,బలభద్రపురం, లక్ష్మీనరసాపురం మీదుగా అనపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొంటారు.అనపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అక్కడ చంద్రబాబు నాయుడు, ప్రసంగం పూర్తియైన తరువాత రామవరంలో నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించి, మూలారెడ్డి ఇంటి వద్ద మూలారెడ్డి, చిత్ర పటానికి నివాళులర్పిస్తారు. అక్కడి నుండి రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ కి చేరుకొని హైదరాబాద్‌కి ప్రయాణమవుతారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలందరూ చంద్రబాబు నాయుడుకి అఖండ స్వాగతం పలకడమే కాకుండా,పెద్ద ఎత్తున పాల్గొన్ని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.

## అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అంధకారం : బొరగం

బుట్టాయగూడెం మండలం, దొరమామిడి గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల వద్దకు వెళ్లి వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని




వివరించి 15 అంశాలపై వారి వద్ద నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని వాటిని నమోదు చేసుకుని ఆ తరువాత తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అందరూ కూడా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా 091 92612 92612 నంబరుకి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరడం జరిగింది. సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోమటి పద్మరాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, యుకెడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'జగనాసుర రక్త చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ



అమలాపురం టౌన్‌లోని మెట్ల రమణబాబు స్వగృహం వద్ద అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన వివేకానంద రెడ్డి మర్డర్ కేసు పై "జగనాసుర రక్త చరిత్ర" అనే పుస్తకం విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహ కారదర్శి మెట్ల రమణబాబు.

## బాహుబలి ఎద్దులపై సవారి చేసిన జ్యోతుల



కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఈనెల 15, 16 తేదీల్లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గ పర్యటన ఖరారైన నేపథ్యంలో అనేక ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా జగ్గంపేట మండలం తెలుగు రైతు ఉపాధ్యక్షులు కురుమళ్ల నాగేశ్వరరావు రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన బాహుబలి ఎద్దులతో బండిని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి చంద్రబాబు పర్యటనలో ఉపయోగిస్తామన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రతిపక్షాన్ని చూసే ఈ స్థాయిలో భయపడే ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తున్నాం. యువగళం పాదయాత్రలో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నారు.

– బోండా ఉమ, మాజీ ఎమ్మెల్యే





## జగన్ రాజీనామా చేయాలి

కోడి కత్తి డ్రామాలతో అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఒక్క క్షణం కూడా పరిపాలించే హక్కు లేదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. సొంత బాబాయి వివేకానంద రెడ్డిని హత్య చేసి ఎదుటి వారి మీద నిందలు మోపి ఈరోజు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు.



## 'జగనాసుర రక్త చరిత్ర' పుస్తకం ఇంటింటికి పంపిణీ చేస్తాం

### - దేవినేని ఉమామహేశ్వరరావు

వివేకా హత్య కేసులో పూర్వాపరాలను సమగ్రంగా వివరిస్తూ 'జగనాసుర రక్త చరిత్ర బహిరంగం' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, రాష్ట్ర పరిశీలకులు యం. దారు నాయక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జువ్వా రామకృష్ణ మైలవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నేతలు కలిసి గొల్లపూడి లో విడుదల చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నీరు మన ప్రాంతానికి రావాలని నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని అనుకున్నాం, రాష్ట్ర పార్టీ డిసెంబర్ నెలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే ప్రోగ్రామ్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం ముందుగా నియోజకవర్గంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.



వెలగపూడి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెనాలి శ్రావణ్ కుమార్, తదితరులు.



'జగనాసుర రక్త చరిత్ర ' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల మండలం టీడీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు.



## కుమ్మర శాలివాహన ఆత్మీయ సదస్సు

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి గుంటూరు జిల్లా కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ కుమ్మర శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరియు ఎ.పి.కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కోశాధికారి మదనావు పోతులయ్య, నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, గొట్టిపాటి జనార్ధన్ బాబు, రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ నడికుడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## 'జగనాసుర రక్త చరిత్ర' పుస్తకావిష్కరణ



విజయవాడ సింగ్ నగర్‌లోని టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులచే ఆవిష్కరించడం జరిగినది. వివేకానంద రెడ్డి హత్య కేసులో ఉన్నటువంటి దోషుల పేర్లను తక్షణమే బహిర్గతం చేయాలని పాత్రదారులను సూత్రదారులను అరెస్టు చేసి చట్టపరమైన న్యాయపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ వివేకానంద హత్య కేసులో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వారికి శిక్ష పడకపోతే నరహంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోతారు. రాష్ట్రంలో ప్రజల ధన,మాన, ప్రాణాలకు రక్షణ ఉండదని అన్నారు. గుండెకు స్టంట్ వేయించుకొని చికిత్స పొందుతున్న 70 ఏళ్లు పైబడిన పెద్దమనిషి వివేకానంద రెడ్డిని, 2019 మార్చి 15 రాత్రి 1 గంట నుండి 3 గంటల మధ్య కిరాతకంగా హత్య చేశారు, వివేకా గృహంలోకి ప్రవేశించిన నరహంతకులు ఆయన ముఖంపై పిడి గుద్దులు గుద్దడంతోపాటు ఛాతి గొడ్డలి వేటును గుండెపోటుగా విజయసాయిరెడ్డి చేత ప్రెస్లో చెప్పిచ్చింది ఎవరు, అవినాష్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో హత్య ఆనవాళ్లు సెర్పివేసింది ఎవరు, హత్యకు 40 కోట్లు సుపారీ ఇచ్చే స్తోమత జైలులో ఉన్న వారికి లేదు 2019 ఎన్నికల అఫడవిట్ ప్రకారం అవినాష్ రెడ్డి ఆస్తి 18 కోట్లే మరి 40 కోట్ల సుపారీ ఇచ్చే స్తోమత ఎవరికి ఉంది తెలియజేయాలని అన్నారు. నవీన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి ఫోన్ల భాగోతం బహిర్గతమైన తరువాత కూడా సీఎం జగన్ రెడ్డి అతని భార్య భారతి రెడ్డి ఎందుకు మౌనం పాటిస్తున్నారని అన్నారు.

## కాల్ డేటా బహిర్గతం చేయాలి



తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ శావల దేవదత్ గారు జగనాసుర రక్తచరిత్ర బహిరంగం అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవదత్ గారు మాట్లాడుతూ వివేకా హత్య జరిగిన తరవాత అవినాష్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, నవీన్ ఫోన్ ల ద్వారా భారతీ రెడ్డి , జగన్ రెడ్డిలతో ఏం మాట్లాడారు?వివేకా హత్య గురించి కాకపోతే ఆ సమయంలో అన్ని సార్లు ఎందుకు ఫోన్ చేస్తారు? వీరి కాల్ డేటా బహిర్గతం చేయాల్సిన అవసరం వుందన్నారు. గుండెపోటుతో చనిపోయారు అని విజయసాయి రెడ్డి ద్వారా ప్రెస్ లో చెప్పించటం,హత్యను తప్పుదోవ పాటించటం కాదా? అని అన్నారు.

## కఠినంగా శిక్షించాలి



వివేక క్రూర హత్యలో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా వారికి శిక్ష పడాలని టిడిపి జాతీయ కోశాధికారి , జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ జగన్ క్రూరత్వం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. వివేకానందరెడ్డి హత్యపై అన్ని ఆధారాలతో టీడీపీ విడుదల చేసిన జగనాసుర రక్త చరిత్ర పుస్తకంతో ప్రజలకు జగన్ క్రూరత్వం తెలిసిపోయిందని అందుకే తాడేపల్లి ప్యాలెస్ కంపించిపోతుందన్నారు. వివేకా హత్య కేసులో సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే.. ప్రధాన పాత్రధారులు ఎంపీ అవినాశ్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యులని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తీగలాగితే డొంక కదలింది. సీబీఐ అవినాశ్‌రెడ్డిని విచారించగానే తాడేపల్లి గుట్టు అంతా బయటపడిందన్నారు.

చైతన్యరథం

క్రికెట్ బెట్టింగులు ఆడేవారిని సింగల్ నెంబర్లు ఆడించేవారిని టిడిపిలోకి ఆహ్వానించరు. ఎవరైనా ఇంట్లో పండ్ల, పూల మొక్కలు నాటుకుంటారు కానీ గంజాయి మొక్కలు నాటుకోరు.

– షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు



https://www.telugudesam.org/

## జగనన్న గృహనిర్మాణ పథకం అవినీతిమయం : పరుచూరి అశోక్‌బాబు



భారతదేశంలోనే గొప్పపథకమని జగన్ ప్రచారంచేసిన 'జగనన్నగృహనిర్మాణ పథకం' నిజంగా దేశంలోనే అత్యధిక ప్రచారంతో అత్యంత అవినీతిమయమైన పథకంగా నిలిచిందని, ఆ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం పేరుగొప్ప-ఊరుదిబ్బ అన్నతీరుగా మార్చిందని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ, టీడీపీప్రభుత్వాలు 1983 నుంచి 2011 వరకు రాష్ట్రంలో ప్రణాళి కాబద్ధంగా, అవినీతికి తావు లేకుండా 53లక్షల ఇళ్లు నిర్మిస్తే, జగన్ మాత్రం ఒకేసారి 30లక్షల ఇళ్లునిర్మిస్తానని ప్రజల్ని నమ్మించి, వారిబలహీనతను సొమ్ము చేసుకొని తనపార్టీనేతలకు దోచిపెట్టాడ న్నారు. 2023 జూన్ నాటికి 28లక్షలఇళ్ల నిర్మాణం పూర్తిచేయకుంటే, జగన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేయాలి. "జగన్ ప్రభుత్వంలో అత్యధికప్రచారంతో, అత్యంత అవినీతిమయంగా మారిన పథకం 'జగనన్న గృహనిర్మాణ పథకం'. 30లక్షల ఇళ్లు నిర్మిస్తానని, 2023 జూన్ నాటికి రూ.50వేలకోట్లతో 28లక్షలు పూర్తిచేస్తానని జగన్ హామీఇచ్చాడు. చెప్పిన గడువు లోగా రూ.50వేలు కోట్లు ఇళ్లనిర్మాణానికి కేటాయించి, 28లక్షల ఇళ్లు నిర్మించకపోతే, జగన్ తనపదవికి రాజీనామా చేయాలి. జగన్ మాటలు నమ్మి, చేతిలో ఉన్నడబ్బుతో రాష్ట్రంలో ఈ మూడేళ్లలో 68వేల కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుంటే, వారికి నేటికీ పూర్తిగా బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం వేధిస్తోంది. వారికి కూడా ఎప్పటిలోగా డబ్బులుచెల్లిస్తాడో ముఖ్యమంత్రి సమాధా నం చెప్పాలి. 30లక్షల ఇళ్లు అవసరమన్న జగన్, కేవలం14.52లక్షల మందికే సెంటు పట్టాలుఇచ్చాడు. జగన్ ఇచ్చే సెంటు పట్టాలు నివాసయోగ్యానికి పనికి రావని చాలా మంది వాటిని తిరస్కరించా రు. పట్టాలు తీసుకున్నవారు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తుం దన్న ఆశతో ఎదురుచూసు న్నారు. విజయవాడలో నివాసముండే సాధారణప్రజలకు, ఎక్కడోదూరంగా అమ రావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇస్తే, వారి జీవనోపాధి ఏం అవుతుందన్న ఆలో చన కూడా ఈ ప్రభుత్వం చేయలేదు.ఇళ్ల నిర్మా ణం పేరుతో జగన్ పేద, మధ్య తరగతి వర్గాలను దారుణంగా మోసగించాడు.

## రాష్ట్రంలో ఆడబిడ్డల మానప్రాణాలకు రక్షణ కరువు : వంగలపూడి అనిత



రాష్ట్రంలో ఆడబిడ్డల మానప్రాణాలకు ఎందుకు రక్షణలేకుండా పోయిందో, దిశాచట్టం, దిశాపోలీస్ స్టేషన్లు, మహిళా పోలీసుల్ని ఏర్పాటుచేశానంటున్న జగన్ మహిళల మానప్రా ణాలను ఎందుకు కాపాడలేకపోతున్నాడో, దారుణాలకు ఒడిగడుతున్న దుర్మార్గుల్ని ఎందుకు కఠినంగా శిక్షించలేకపోతున్నాడో సమాధానంచెప్పాలని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. కేంద్రహెూంమంత్రి అమిత్ షాని విజ్ఞప్తిచేస్తున్నామని, రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది కామాంధుల్ని కఠినంగా శిక్షించారో పూర్తివాస్తవాలతో డీజీపీ తక్షణమే శ్వేతపత్రం విడుదలచేయాలని, రాష్ట్రంలో మహిళారక్షణ గాలిలోదీపం అనడానికి తాడేపల్లిలో జరిగిన దారుణమే నిదర్శనమని ఆమె దుయ్యబట్టారు. అంధురాలైన మైనర్ దళితబాలికను అతికిరాకతకంగా నరికిచంపితే జగన్ రెడ్డిలో చలనంలేదు. ప్రత్యేకవిమానాల్లో పదేపదే ఢిల్లీవెళ్లే జగన్, తనకేసులు, బాబాయ్ హత్యకేసుగురించి తప్ప, ఏనాడూ దిశచట్టానికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్నినిలదీసిందిలేదు. బాలికను హతమార్చిన దుర్మార్గుణ్ణి ప్రభుత్వం వెంటనే ఉరితీయాలి. మహిళల మానప్రాణాలు బలితీసుకున్న దుష్టుల్లో ఎంతమందిని కఠినంగా శిక్షించారో చెబుతూ, పూర్తివాస్తవాలతో డీజీపీ శ్వేతపత్రం విడుదలచేయాలి.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు నెల్లూరు పట్టణంలో జిల్లా కోర్టు సముదయంలో లాయర్లను , కోర్టు సిబ్బందిని కలిసి మద్దతు కోరిన టిడిపి బలపరిచిన తూర్పు రాయలసీమ(ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్. మార్చి 13 న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసనమండలిలో సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గళాన్ని గెలిపించాలన్నారు.



పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 32వ రోజు కొనసాగుతున్న అన్న కాంటీన్

## వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయలేని ప్రభుత్వం : కందుల నారాయణరెడ్డి



వైసీపీ నాయకులు వెలుగొండ ప్రాజె క్టును పూర్తి చేయకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మార్కా పురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి విలేకరుల సమావే శంలో మాట్లాడారు. 2002వ సంవ త్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఏపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలి గొండ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అతి కీలకమైన ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చారని తెలిపారు. తర్వాత జరిగిన పరిణామాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జరిగిందని అప్పటి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టులో టన్నెల్ వ్యాసార్థం తగ్గించాలని చూశారని కానీ తెలుగుదేశం పార్టీ పోరాటంతో తిరిగి కొంతమేర ప్రాజెక్ట్ పనులు చేయడం చేపట్టడం జరిగిందని 2004 సంవత్సరం నుండి 2014వ సంవత్సరం వరకు అదే ప్రభుత్వం కొనసాగిందని కానీ ఎందుకు ప్రాజెక్టు పూర్తి చేయలేక పోయారో చెప్పాలని ప్రశ్నించారు.

### జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన గిద్దలూరు టిడిపినేతలు

జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన గిద్దలూరు టీడీపీ నేతలు ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టీడీపీ నాయకులు జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత బాబాయిని చంపిన కేసులో నిందితులను ఇప్పటికి పట్టులేకపోవటం జగన్ హస్తం ఉండటమే దీనికి కారణం అని, నాడు ఎంపీ సీటు కోసం, బాబాయిని అడ్డు తొలగించుకున్నారని దానిని మొదట



గుండెపోటుగా చిత్రీకరించి, తర్వాత గొడ్డలిపోటుగా తేలిందన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి మరియు అతని సోదరుడు అవినాష్ రెడ్డి లు, కలిసి బాబాయిని హతమార్చారని, అయితే నాడు ఆ నేరాన్ని అధికారంలో ఉన్న తెలుగుదేశం పై నెట్టి తన సాక్షి పత్రికల్లో పిచ్చి రాతలు రాశారన్నారు. మరి 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం బాబాయి హంతకులను ఎందుకు పట్టుకోలేక పోయిందో సమాధానం చెప్పాలన్నారు.

# రాయలసీమ

# చైతన్యరథం

https://www.telugudesam.org/


రాష్ట్రంలో మహిళల రక్షణ లేకుండా పోయింది. వారి మాన ప్రాణాలను కాపాడలేని అసమర్థ సీఎం, హోంమంత్రి తక్షణం పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేస్తున్నా.

– కాల్వ శ్రీనివాసులు, మాజీ మంత్రి





## పేదల కడుపు కొడుతున్న వైసిపి

ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనం అందించే కార్యక్రమాన్ని 29వ రోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న పాత అన్న క్యాంటీన్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పేద ప్రజలు,ఆసుపత్రికి విచ్చేసిన పేషెంట్లు ఉచిత భోజన సౌకర్యాన్ని అన్నా కాంటీన్ వద్దకు వచ్చి సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్లను అన్నింటిని మూసేసి పేదవాడి కడుపు కొట్టిందని తీవ్రస్థాయిలో వైసిపి ప్రభుత్వంపై విమర్శించారు.



## అంగన్‌వాడీల వేతన బకాయిలు చెల్లించాలి

శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జి బి కె పార్థసారథి, తెలుగునాడు అంగన్వాడి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ లో యేవో నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీల వేతన బకాయిలు చెల్లించి కనీస వేతనం రూ. 26,000 చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించి పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలి, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలి, మెనూ చార్జీలను పెంచడంతోపాటు పెండింగ్ టిఏ బిల్లులను విడుదల చేయాలి. సభలు ర్యాలీలు నిషేధిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## స్వంత బాబాయి హత్య కేసును ఛేదించడంలో జగన్ విఫలం

స్వంత బాబాయి హత్య కేసును ఛేదించడంలో జగన్ ప్రభుత్వం విఫలమయిందని మాజీ ఎంఎల్ఏ డా బి వి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. వివేకానంద హత్యను టిడిపి ప్రభుత్వం పై నెపం చూపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారని తాడేపల్లి ప్యాలెస్ అండ లేకుండా ఇన్ని నేరాలు ఘోరాలు చేయడం సాధ్యమా అని అన్నారు. సీబిఐ చార్జిషీట్ , డా సునీత అఫిడవిట్స్, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు, అప్రూవర్ దస్తగిరి వాంగ్మూలం, ఇలా అన్ని వేళ్లు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## కడపలో అభివృద్ధి శూన్యం

కడప నగరంలో అభివృద్ధి శూన్యమని టీడీపి జిల్లా సాధికార అధ్యక్షుడు సుబ్బరాయుడు యాదవ్ అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి పైన విమర్శలు చేసే అర్హత లేదన్నారు. కడప నగరంలోని గాయత్రి టవర్స్ లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రామకృష్ణ కాలేజీ వద్ద మైనార్టీ భూముల్లో పర్సంటేజ్ తీసుకున్నావని మీ మైనార్టీలే ఆరోపణలు చేస్తున్నారు. కడప నగరంలో క్రైమ్ రేటు తగ్గించేందుకు తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఘనత శ్రీనివాసులు రెడ్డిదని అన్నారు. గత టిడిపి హయాంలో కులాలవారీగా లబ్ధి చేకూర్చిన చరిత్ర మాది. జీసీల నిధులు మొత్తం కాజేసి జీసీలకు రోడ్ల పైన వేసిన చరిత్ర మీది. నెల్లూరులో దొంగ బాబాతో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాకు సంబంధాలు ఉన్నాయని, నగరంలో జమీల్ అనే టీడీపి మైనార్టీ నాయకుడు మీద దాడి చేసి స్థలం కబ్జా చేసారని ఆరోపించారు. చర్చ కు మేము సిద్ధం... సమయం చెప్పు ఎక్కడికి రావాలో ...మీరు చెప్పినట్టే 7 రోడ్స్ సర్కిల్ లో నే చర్చ కు సిద్ధమంటూ సవాల్ విసిరారు.


## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com


## వైసిపి ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికుల జీవితాలు అతలాకుతలం



ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చేనేతల ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావించారు.వైసీపీ ప్రభుత్వం చేనేతలపై చూపిస్తున్న వివక్షతను ఖండించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతల సంక్షేమం కోసం అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు చేనేతలను ఆదుకునేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ఈ సందర్భంగా చేనేత నాయకులు గుర్తు చేశారు. ఒక్క ధర్మవరం పట్టణంలోనే 13650 మంది చేనేత కార్మికులకు ముడిపట్టుపై సబ్సిడీని అందించామని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముడి పట్టు సబ్సిడీని అటకెక్కించిందని చేనేత నాయకులు ప్రభుత్వ తీరును విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలు ప్రధానంగా వాడే ముడి సరుకైన వార్పు ధర తెదేప ప్రభుత్వ హయాంలో రూ 3000 గా ఉంటే ప్రస్తుతం 6000 వేల రూపాయ లకు పెరగడం మీ ప్రభుత్వ అసమర్థత కాదా? గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో చేనేతల వాడే సప్పూరి ధర 2500 గా ఉంటే ప్రస్తుతం 5500 పెరగడం నిజం కాదా? అని చేనేత నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## అప్పర్ భద్ర ప్రాజెక్టు ఎత్తు పెంపు సరికాదు : మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు శ్రీ. ఆర్. జితేంద్ర గౌడ్ గారు ఆయన క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్ర ప్రాజెక్టులోకి వచ్చే నీటి ప్రవాహాన్ని తగ్గిస్తూ అప్పర్ భద్ర ప్రాజెక్టు ఎత్తును పెంచాలని ప్రతిపాదన కేంద్ర జల సంఘం ముందు ఉంచింది. దీనివలన తుంగభద్ర ప్రాజెక్టుకు కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు కూడా నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోతుంది. ఇదే గనుక



జరిగితే రెండు తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోనున్నాయి. జగన్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను ఉపసంహరించుకునేలా పోరాడాలని అన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం

అక్రమ కూల్చివేతల బాధితులను చల్లా బాబు రెడ్డి పరామర్శించారు. బాధితులకు నెలకు సరిపడా నిత్యావసర ముడి సరుకులు, 10000రూపాయలు ఆర్థిక సహాయం చల్లా బాబు రెడ్డి అందించారు. ఈ సందర్భంగా చల్లా బాబు రెడ్డి గారు మాట్లాడుతూ దాదాపు 60 సంవత్సరాలుగా నివాసముంటున్న బడుగు బలహీన పేద ప్రజలు జోగివారు అంటే పేదవారిలో అతి పేదవారు వారి జీవనాధారం మీద బ్రతుకుతున్నారు. 60 సంవత్సలుగా ఇక్కడ కాపురం వుంటు నివాసిస్తున్నారు. వారికి ఏమాత్రం నోటీసులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయం చూపకుండా రాత్రికి రాత్రే ఈ వైసిపి ప్రభుత్వం మంత్రి పెద్దిరెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకొని పేదల ఇండ్లను రాత్రికి రాత్రే కూల్చడం జరిగింది వారికి ప్రత్యేమ్నాయం చూపకుండా కూల్చడం దుర్మార్గపు చర్యలను ఖండించారు. ??మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీసులను అధికారులను అడ్డుపెట్టుకొని బడుగుబలహీన వర్గాల వారి ఇండ్లను అక్రమముగా కూల్చివేయించారు. బాధితులకు అండగా ఉంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని ఖండించారు. బాధితులకు అండగా ఉంటానని చల్లా బాబురెడ్డి తెలియచేసారు .

చైతన్యరథం
https://www.telugudesam.org/

అబద్ధాలకోరు, అవకాశవాది జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడమే రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఏకైక పరిష్కారం. మీ అందరి కోసమే నా యువగళం.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ఉమ్మడి గోదావరి జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి పర్యటన పురస్కరించుకుని సామర్లకోట, పెద్దాపురంలలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం పరిశీలించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాజీ మంత్రి పుల్లారావు వెంట పాల్గొన్నారు. పార్టీ నాయకులు గంటా గౌతమ్, పరుచూరి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 14న పెద్దపుత్త పంచాయతీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



ఈనెల 14వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వల్లూరు మండల పరిధిలోని పెద్దపుత్త పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వల్లూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ లేభాక నాగేశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కోట్లూరు పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వల్లూరు మండలంలోని క్లస్టర్ కమిటీ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, వల్లూరు రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు అన్ని అనుబంధ విభాగాల నాయకులు, ఐటీడీపీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## వివేకా హత్యకేసులో సూత్రదారులను శిక్షించాలి

వివేకా హత్యకేసులో సూత్రధారులను వెంటనే శిక్షపడకపోతే రాష్ట్రంలో ప్రజల మాన, ప్రాణాలకు ముప్పు తప్పదని వారిని వెంటనే శిక్షపడేలా చేయాలని కుప్పం టిడిపి ఇంచార్జ్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు సోమవారం డిమాండ్ చేశారు. కుప్పంలోని టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాలుగా ఒక మాజీ మంత్రి హత్య జరిగితే అధికారంలో ఉన్న వైసీపీ ఇప్పటివరకు నిజాలను బయటపెట్టకుండా కాలం వెళ్లదీయడం పలు అనుమానాలకు తవిస్తోందని అన్నారు. సొంత బాబాయి హత్య జరిగితే ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ ఎందుకు ఈ విషయంపై నిజానిజాలు బయటపెట్టేందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పుడు కాలం వెళ్లదీసి శిక్ష నుండి తప్పించుకోవాలని చూసిన టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులు జైలుకు పోవడం తప్పదని హెచ్చరించారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఉభయగోదావరి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని సమన్వయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం రాజమండ్రిలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, టిఎన్టీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాస్, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణి తదితరులు మాట్లాడారు. చంద్రబాబు పర్యటనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. లక్షలాదిగా ఆయన పాదయాత్రకు తరలి వస్తున్నారన్నారు. ఇక జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రజలు పడరాని కష్టాలు పడుతున్నారని, పార్టీ తరపున నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళుతున్న తాము ఏ ఒక్కరిని కదిలించినా జగన్ పాలన వల్ల పడిన ఇబ్బందిని వెల్లుబుచ్చుతున్నారని వివరించారు. నిర్ణీత సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. ఈ సమావేశంలో ఛాంబర్ మాజీ చైర్మన్ దొండపాటి సత్యంబాబు, శ్యామలాంబ దేవస్థానం మాజీ ఛైర్మన్ రెడ్డి రాజు, తెలుగు మహిళ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ద్వారా పార్వతి సుందరి పాల్గొన్నారు.

## టిడిపి నేత స్థలం కబ్జా చేసిన చరిత్ర ఉప ముఖ్యమంత్రిది

రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పైన టీడిపి జిల్లా సాధికార అధ్యక్షుడు సుబ్బరాయుడు యాదవ్ ఘాటుగా విమర్శలు చేశారు. సోమవారం కడప నగరంలోని గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో అభివృద్ధి శూన్యం అన్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి పైన విమర్శలు చేసే అర్హత నీకు లేదు అన్నారు. చింతకుంటలో మైనార్టీ నాయకుడు పైన ఏడిపిస్తుంటే ఒక్కరోజైనా మాట్లాడిన చరిత్ర నీది కాదు అన్నారు. రామకృష్ణ కాలేజీ వద్ద మైనార్టీ భూముల్లో పర్సంటేజ్ తీసుకున్నావని మీ మైనార్టీలే ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. కడప నగరంలో క్రైమ్ రేటు తగ్గించేందుకు తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఘనత శ్రీనివాసులు రెడ్డిది అని తెలిపారు.

ఎక్కడైనా నువ్వు మైనార్టీలకు మేలు చేశావా? నామమాత్రపు బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక సింగిల్ పైసైన బీసీలకు వేశారా? గత టిడిపి హయాంలో కులాలవారీగా లబ్ధి చేకూర్చిన చరిత్ర మాది అని అన్నారు. బీసీల నిధులు మొత్తం కాజేసి బీసీలకు రోడ్ల పైన వేసిన చరిత్ర మీదన్నారు. ఎంతోమంది అధికారులను హింసించి నాశనం చేసిన చరిత్ర మీదన్నారు. నెల్లూరులో దొంగ బాబాతో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాకు సంబంధాలు ఉన్నాయన్నారు. నగరంలో జమీల్ అనే టీడిపి మైనార్టీ నాయకుడు మీద దాడి చేసి స్థలం కబ్జా చేసిన చరిత్ర మీది, చర్చ కు మేము సిద్ధం సమయం చెప్పు ఎక్కడికి రావాలో, మీరు చెప్పినట్టే 7 రోడ్స్ సర్కిల్ లో నే చర్చ కు సిద్ధంగా ఉన్నామన్నారు.

## లోకేష్‌ను కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ బాబు 18వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం, పుత్తూరు శ్రీవెంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరిగ్ అండ్ టెక్నాలజీలో లోకేష్ బాబుని సోమవారం సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బి. కె. పార్థసారథి కలిశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో బి. కె. పార్థసారథి చర్చించారు.

## 'వివేకా హత్యలో జగన్‌కు ప్రమేయం'

తిరువూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో వివేకానంద హత్యపై 'జగనాసుర రక్త చరిత్ర' పుస్తకాన్ని నియోజకవర్గ ఇంచార్జి దేవదత్ ఆవిష్కరించారు. వివేకాను గంటకుపైగా చిత్రహింసలు పెట్టి అతి క్రూరంగా గొడ్డలితో నరికి హత్య చేసిన తీరు ఎంతో బాధాకరం. . వివేకా హత్యలో కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని మొదట్లో తాము అనుమానించలేదని అప్పట్లో సందేహించి ఉంటే 2019 ఎన్నికలలో జగన్ అవినాశ్ రెడ్డి ఓడిపోయేవారని దత్ పేర్కొన్నారు.



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన "జగనాసుర రక్త చరిత్ర" "వివేకా మర్డర్" పుస్తకాన్ని, పోస్టర్ ను మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో విడుదల చేయడం జరిగింది.

# సంపాదకీయం





## ఆ సంవత్సరం ఈ రోజు


**1952**



సుష్మా స్వరాజ్ జయంతి. కేంద్రమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. భారతీయ జనతా పార్టీకి చెందిన మహిళా నాయకురాలు.




మంగళవారం, 14 ఫిబ్రవరి 2023




## మత్స్యకార బిడ్డల వెతలు తీరేదెన్నడు?

దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర మత్స్యకారుల వెతలు తీరే మార్గం కనిపించడం లేదు. ఇక్కడ వేట గిట్టుబాటు కాక మూతి మీద మీసం కూడా మొలవకముందే మత్స్యకార యువకులు వలసల వలలో చిక్కుకుంటున్నారు. ఒడిశా, కేరళ, తమిళనాడు, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, గుజరాత్ తీర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. దేశంలో గుజరాత్ తర్వాత అత్యంత తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అందులోనూ శ్రీకాకుళం జిల్లాకి 193 కిలోమీటర్ల పొడవైన సముద్రతీరం ఉంది. ఈ జిల్లాల్లో 154 గ్రామాల్లో చేపల వేటలో ఉపాధి కోసం మత్స్యకారులు 60 వేల మంది వరకు ఉంటారు. మంచినీళ్లలో జెట్టీలు కట్టిస్తామని హామీలున్నా 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఏకంగా మంచినీళ్లలో జెట్టీలే కాదు ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తామని, బుడగట్లపాలెం వద్ద కూడా ఇంకొక ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని వైసిపి అరచేతిలో వైకుంఠం చూపించింది. విజయనగరం జిల్లా, విశాఖపట్నం భీమిలితోపాటు రాజయ్యపేట వద్ద ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణాలు చేపడతామని జగన్ సర్కార్ మాట్లాడడమే గాని పనులు ముందుకు సాగుతున్నట్టు ఎక్కడ దాఖలాలు కనిపించడం లేదు. రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో ప్రతి 50 కిలోమీటర్లు ఒక జెట్టీతో పాటు తొమ్మిది హార్బర్లు ప్రారంభించడానికి జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెబుతూ కూడా కాలయాపన చేయటం వైసీపీ సర్కార్‌కే చెల్లింది. ఇప్పటివరకు ఒక జెట్టి రాలేదు, మట్టి రాలేదు. మత్స్యకారుల జీవితాలతో రాజకీయాలు చేయడం వైసిపి సర్కార్ మానుకుంటే బాగుంటుంది. లేదంటే చివరకు నష్టపోయేది ఆ పార్టీ అని వైసిపి గ్రహిస్తే మంచిది. జట్టు లేక గిట్టుబాటు కాక వినాయక చవితి తర్వాత ఉత్తరాంధ్ర మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తారు. సుమారు ఎనిమిది నెలల పాటు అక్కడే ఉండి వేట సాగిస్తారు. చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేటపై కేంద్రం నిషేధం విధిస్తోంది. కాబట్టి ఏప్రిల్‌లో మత్స్యకారులంతా సొంత గ్రామాలకు చేరుకుంటారు. ఈ నిషేధ సమయంలో వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ పదివేలతో రెండు మూడు నెలలు వారి కుటుంబం గడపలేని పరిస్థితి. ఇతర పథకాల పొందుతున్న వారికి మినహాయింపులు, ఆంక్షలు పేరిట ఈ భరోసా లబ్ధిదారుల సంఖ్యను ప్రభుత్వం తగ్గించుకుంటూ వస్తోంది. ముఖ్యమంత్రిగా సహా మంత్రులు ఇతర అధికారపక్ష నాయకులు ఉత్తరాంధ్ర మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తే వారి సమస్యలు తెలుస్తాయి. వారిని ఏప్రిల్ ఫూల్ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం ఆత్మ సాక్షిగా ఆలోచించి మత్స్యకార బిడ్డలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. జగన్ పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం వారు కూడా సుఖంగా లేరు. వారిని పట్టించుకోని తీరిక కూడా సర్కార్ కు ఏమాత్రం దొరకడం లేదు. వీటన్నిటికీ ఫలితాలను వచ్చే ఎన్నికల్లో అనుభవించవలసి వస్తుందన్న విషయం జగన్ గ్రహిస్తే మంచిది.

# అనేక కారణాలతో నిరాశగా ముగిసిన స్టాక్ మార్కెట్లు





చెరుకూరి కుటుంబరావు

అమెరికా ఫెడరల్ బ్యాంక్ ఫలితాలు, ఆర్బీఐ మానిటరింగ్ కమిటీ సమావేశం, సూక్ష్మ ఆర్థిక డేటా కారణాలవల్ల గత వారాంతంలో స్టాక్ మార్కెట్లు నిరాశగా ముగిశాయి. సెన్సెక్స్ 159 పాయింట్లు పతనమై 60, 683కి దిగజారింది. నిఫ్టీ మాత్రం 2.5 పాయింట్లు పెరిగి 17,856.కి చేరింది. విస్తృత పరిధి గల మార్కెట్ల ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. 61 స్మాల్ క్యాప్ స్టాక్స్ రెండంకెల వృద్ధిని సాధించాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ,స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా రెండు, ఒక శాతం పెరిగాయి. సాంకేతిక, ఇన్ ఫ్రా, ఫార్మా, కొన్ని ఎంపిక చేసిన బ్యాంకింగ్, ఫైనాన్స్ కంపెనీల షేర్లు ఒక మోస్తరుగా అమ్ముడుపోయాయి. ఆటో, ఇంధన, మెంటల్, ఆయిల్, గ్యాస్ కంపెనీల షేర్లు కొద్దికొద్దిగా అమ్ముడయ్యాయి. ఫిబ్రవరిలో ఇంతవరకు విదేశీ మదుపరులు రూ.5 వేల కోట్లకు పైబడిన విలువైన షేర్లను అమ్మేసుకున్నాయి. అయితే అదే కాలంలో స్వదేశీ మదుపరులు అంతకంటే ఎక్కువగా రూ. 6 వేల కోట్లు విలువైన షేర్లు కొనుగోలు చేసి స్టాక్ మార్కెట్‌ను ఆదుకున్నాయి. చైనా వల్ల మనకొచ్చిన పెద్ద ప్రమాదం ఏమీ లేదు. అమెరికా, యూరప్, చైనా మార్కెట్ల మాదిరిగా భారతీయ స్టాక్ మార్కెట్లను కూడా మదపరులు గట్టిగా నమ్ముతున్నారని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్‌లో పెట్టుబడి పెట్టుబడులు పెడితే పర్వాలేదన్న భావన మదుపరులలో ఉందని చెప్పవచ్చు. ఇది ఇలా ఉంటే అదానీ గ్రూపు, మార్కెట్ రెగ్యులేటర్లు ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ మదుపరులలో తిరిగి నమ్మకం కలిగితే తప్ప అదానీ గ్రూపునకు ఉపశమనం లభించే అవకాశం లేదు. అమెరికా, ఇండియాలో కీలకమైన వినియోగదారుల ధరల సూచిక వివరాలను ఈ వారం ప్రకటిస్తాయి. భారత్‌లో వినియోగదారుల సూచిక ఆరు శాతం పెరిగి మూడు నెలల గరిష్టానికి చేరుకుంది. గత ఏడాది పరిస్థితి దీనికి కారణంగా భావించవచ్చు. ఫిబ్రవరి 10వ తేదీ నాటికి మొత్తం పరోక్ష పన్నుల వసూళ్లు 24% పెరిగి 15.65 లక్షల కోట్లకి చేరుకుంది. తిరిగి చెల్లించిన చెల్లించవలసిన వాటికి సర్దుబాటు చేసిన తర్వాత ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 12. 98 లక్షల కోట్ల వరకు ఉన్నాయి. గతంతో పోలిస్తే ప్రత్యక్ష పన్నుల్లో వసూళ్లలో 18.40 శాతం పురోగతి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల వసూళ్లు సవరించిన అంచనాల ప్రకారం 79 శాతం నికర వసూళ్లుగా చెప్పవచ్చు. అదానీ గ్రూపు సృష్టించిన ప్రకంపనాల వల్ల షేర్ మార్కెట్ కు తగిలిన దెబ్బ ఈ త్రైమాసికం చివరిలో కోలుకొనే అవకాశం ఉంది. ప్రస్తుతం కృత్రిమ మేధా ప్రపంచం మీద ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తుంది. కృత్రిమ మేధాతో గూగుల్, బైడు, ఆలీబాబా వంటి సంస్థలు మున్ముందుకు సాగుతున్నాయి. అమెరికా చైనాలలో ఈ సాంకేతికత పెద్ద వ్యాపారంగా మారబోతోంది. దాని ప్రభావం స్టాక్ మార్కెట్లపై కూడా పడే అవకాశం ఉంది. మదుపరులు ఆ మాయాజాలంలో చిక్కుకుండా జాగరుకత పాటించవలసిన అవసరం ఉంది. రానున్న వారాలలో అదానీ ఎంటర్ప్రైజెస్, నెస్లే, సెయిల్, ఓఎన్జీసి, సీమన్, గ్రాసిం, అపోలో హాస్పిటల్స్, భారత్ ఫోర్జ్, ఐషర్ మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలను విడుదల చేయబోతున్నాయి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇళ్లస్థలాల పంపిణీలో అంకెలగారడీతో వైసీపీ సర్కార్ మోసం చేస్తుంది. స్థలాలు తీసుకోని వారికీ ఇచ్చినట్లు లెక్కలు. నివాసయోగ్యం కాని చోట స్థలాలు. 44 నెలల్లో ఎన్ని ఇళ్లు కట్టారో సమాధానం చెప్పాలి.

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా?

### వర్ల రామయ్య



జగనాసుర రక్తచరిత్ర పుస్తకం టీడీపీ ముద్రించేందేనని, దీనిపై బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం వైసీపీ నాయకులకు ఉందా? ఉంటే చర్చకు రావాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఛాలెంజ్ విసిరారు. టీడీపీ కేంద్రా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేవంలో వర్ల రామయ్య మాట్లాడుతూ జగనాసుర రక్తచరిత్ర పుస్తకం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారిందన్నారు. ఈ పుస్తకాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పార్టీ కేంద్ర కార్యాలయంలో విడుదల చేశారు. వివేకా హత్యపై ఆవగింజంత అవగాహన లేని వ్యక్తులు పుస్తకంపై చెత్త విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.  ముగ్గురు సీనియర్ అడ్వొకేట్ల సమక్షంలో ఈ బహిరంగ చర్చ చేద్దాం రండి అని ఆయన సవాల్ విసిరారుజ  ముఖ్యమంత్రి...వివేకా హత్యపై అవగాహన ఉన్న నాయకులను ఎవరినైనా చర్చకు పంపొచ్చు..ఇది ఓపెన్ ఛాలెంజ్ అని అన్నారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి పేర్ని నాని లాంటి వాళ్ల కాకుండా సబ్జెక్ట్ తెలిసినవాళ్లను పంపండని జగన్‌కు సవాల్ విసిరారు. హత్య ఘటన జరిగిన ప్రాంతంలో అవినాష్ రెడ్డి ఆధారాలన్నింటినీ ధ్వంసం చేశారు. సీఐ శంకరయ్య ఫోటోలు తీస్తుంటే అతన్ని అవినాష్ రెడ్డి కొట్టబోయాడు, చంపేస్తానని బెదిరించలేదా? అని ప్రశ్నించారు. సీఐ శంకరయ్య ను సిట్ సస్పెండ్ చేస్తే...మీరు పోస్టింగ్ ఎందుకు ఇచ్చారు జగన్? సమాధానం చెప్పగలరా? అని సూటిగా ప్రశ్నించారు.  ఈ పుస్తకం టీడీపీ కార్యాలయంలో విడుదలతో ఆగదు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి మహిళ చేతికి అందించే బృహత్తరమైన కార్యక్రమానికి టీడీపీ శ్రీకారం చుట్టబోతోందన్నారు.  సాక్ష్యాలను ధ్వంసం చేయడం, సీఐని బెదిరించడం, రక్తాన్ని కడిగించడం, మృతదేహానికి కుట్లు వేయించిన ఘటనలో అవినాష్ రెడ్డి ముద్దాయి. అతన్ని జగన్, తన భార్య కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.  నిజాలు మాట్లాడే సమయం ఆసన్నమైంది జగన్...ఇప్పటికైనా నిజం కక్కేయండి అంటూ ఎద్దేవా చేశారు. మరోసారి ఢిల్లీ వెళ్లి ఎన్నికలు అయ్యే వరకు హత్య ఘటనలో తమను కాపాడాలని ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటారని తెలుస్తోందన్నారు. ఇంక దీనిపై నాన్చడం అనేదే లేదు.. బహిరంగ చర్చకు మేం సిద్ధం...మీరు సిద్ధమా? అని తనదైన శైలితో ప్రశ్నలతో విరుచుకుపడ్డారు.

## మాటతప్పి, మడమతిప్పిన జగన్  : బీకే పార్థసారథి



మాటతప్పి, మడమతప్పిన జగన్ మోసాలను ప్రజలు గ్రహించారు కాబట్టే, లోకేశ్ యువగళంయాత్రకు తండోపతండాలుగా తరలివస్తు న్నారని బి.కె.పార్థసారథి అన్నారు. 18వ రోజు పాదయాత్రలో బీసీలు, మైనారిటీలతో లోకేశ్ మాట్లాడినప్పుడు వారుచెప్పినవి విన్నాక, ఈప్రభుత్వం వారిప్రశ్నలకు ఎలాంటి సమాధానం చెప్పలేనిస్థితిలో ఉందని అర్థమైందన్నారు.  మంత్రివర్గకూర్పులో గానీ, సబ్ ప్లాన్ అమలు, సంక్షేమం అమల్లోగానీ టీడీపీ ప్రభుత్వం బీసీలను అన్నివిధాల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ప్రోత్సహించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు గతంలో లక్షలకోట్లు వెచ్చించారు. జగన్ ఏర్పాటుచేసిన 56 బీసీ కార్పొరేషన్లు నిరుపయోగంగా మారాయన్నారు.  విదేశీవిద్యకు టీడీపీప్రభుత్వం రూ.10లక్షలిస్తే, జగన్ ఆపథకాన్నే రద్దుచేశారని విమర్శించారు.  పెళ్లికానుక పథకంకింద ఆయా వర్గాలకు చంద్రబాబు రూ.30వేల నుంచి రూ.లక్షవరకు అందించారు. రంజాన్ తోఫా, సంక్రాంతి, క్రిస్మస్ కానుకల పేరుతో హిందూ, ముస్లిం, క్రైస్తవులకు చంద్రబాబు పండుగలవేళ నాణ్యమైన సరుకులు అందించారన్నారు.  టీడీపీ ప్రభుత్వం చంద్రన్నబీమా కింద రూ.2లక్షలు అందించింది. ప్రమాదాల్లో చనిపోయినవారికి రూ.5లక్షలు అందించింది. జగన్‌కు బీసీలంటే గిట్టదు. అసెంబ్లీలో బలంగా గొంతు వినిపిస్తున్నాడని అచ్చెన్నాయుడుని తప్పుడుకేసులతో జైలుకు పంపాడన్నారు.  అహంకారంతో, అధికారంతో చేసే ప్రతిపనికి జగన్ భవిష్యత్ లో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

## జగన్‌కు భయం పట్టుకుంది : జీవీ రెడ్డి



లోకేశ్ చేస్తున్న యువగళం పాదయాత్రను చూసి జగన్‌కు భయం పట్టుకుందని టిడిపి నేత జీవిరెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డి శాడిజంతో లోకేశ్ యాత్రచూసి ఓర్వలేక కళ్లల్లోనిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. యువగళం యాత్రపై ఈర్ష్యాద్వేషాలతో, అసూయతో ఈ విధంగా కుళ్లి, కృశించి పోయే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కడే అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది లేకుండా పాదయాత్ర చేసుకోవాలనే నిబంధనతో పాటు, కేవలం రెండు నిబంధనలే పెట్టింది. కానీ జగన్ మాత్రం ఇప్పుడు లోకేశ్ పాదయాత్రకు 18 నిబంధనలు పెట్టారన్నారు. రోజుకో కొత్తనిబంధనను డీజీపీతో పనిలేకుండా స్థానిక పోలీసులే తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. పాదయాత్రకు అనుమతికోరితే స్థానిక పోలీసులు వెంటనే అనుమతులు ఇవ్వడంలేదు. 400రో జులు, 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తారని చెప్పాక కూడా ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడంఏమిటి? లోకేశ్ పాదయాత్రకు భయపడే ప్రభుత్వం మౌఖికంగా 18 నిబంధనలు పెట్టిందా? రోజూ ఏపూటకు ఆ పూట అనుమతి తీసుకోవాలని చెబుతోందా? బందోబస్తు కల్పనలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారు. పోలీసులే పాదయాత్ర ప్రాంతంలో డ్రోన్లు ఎగరేయడమేంటి? డ్రోన్ల సాయంతో పాదయాత్రలో ఏం వేస్తారో, ఏంచేస్తారోననే సందేహం కలుగుతోందన్నారు. జనం భారీగా వచ్చినప్పుడు వారికి కనిపించకుండా లోకేశ్ ఎలా మాట్లాడతారు? ఒక నాయకుడు ఎవరైనా ప్రజల్లోకి వెళ్లినప్పుడు వాహనంపైనుంచో, వేదికమీదనుంచే కదా మాట్లాడేది. ఆఖరికి లోకేశ్ స్టూల్ పై నిలబడి మాట్లాడితే, అదికూడా లాగేస్తున్నారు. ఇవన్నీ పిచ్చిపాలనకు పరాకాష్టలు. డ్వాక్రామహిళలు పాదయాత్రకు వస్తున్నారని, లోకేశ్ గారు వచ్చేప్రాంతానికి, అదేసమయంలో మీటింగ్‌ల పేరుతో వారిని అడ్డుకుంటున్నారు. కార్యకర్తలు పాదయాత్రకు వస్తే వారిపై హత్యాయత్నం కేసులుపెడతారా? మున్ముందు రేప్ కేసులు కూడా పెడతా రేమో? పాదయాత్ర 400రోజులు పూర్తయ్యే లోపు పోలీసులు ఐపీసీ చట్టంలోని అన్నిసెక్షన్లతో కేసులు పెట్టేలాఉన్నారని విమర్శించారు.

## నీకున్న అనుభవం మా లోకేశ్ లేదు రోజక్కా : వెంకట రమణారెడ్డి



వ్యాపారంలో నీకున్న అనుభవం మా లోకేశ్ లేదు రోజక్కా అని ఆనం వెంకట రమణారెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడిన కొన్ని మాటలు యథాతథంగా.... "అక్కా... రోజక్కా మీ ఊరికి వచ్చాను. నీ నియోజకవర్గంలో నువ్వెంత పాపులర్ అక్కా? నీ ఫ్లెక్సీ కూడా ఒక్కటి కనిపించడంలేదు. రోజక్కా.. లోకేశ్ ను పిత్రిఅన్నావు.  నీలాగా లావుగా లేడని పిత్రి అన్నావా? లేక నీలాగా మేకప్ వేసుకోలేదని లోకేశ్ ను పిత్రీ అన్నావా? లోకేశ్ హ్యాండ్సమ్ బాయ్. అతన్నిచూసి కుళ్లుకోకు అక్కా. నీవు జరి పే వ్యాపారంలో నీకున్న అనుభవం కూడా మాలోకేశ్ కు లేదక్కా. నువ్వు ఇంటర్ (హెచ్.ఈ.సీ.) చదివావు. అదికూడా పూర్తిచేయలేదు. లోకేశ్ చదివిన స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీ నువ్వుచదివిన ఇంటర్మీడియట్ కాలేజీ లాంటిది కాదు అక్కా.

రోజక్కా.. ఈ మధ్య ఊ అంటే వెంకటేశ్వరస్వామి వద్దకు వెళ్తున్నావంటా!  ఈ మధ్య వెంకటేశ్వరస్వామి దర్శనాన్ని  కూడా వ్యాపారంగా మార్చేశావంటగా! ప్రోటోకాల్ దర్శనాల్ని కూడా క్యాష్ చేసుకుంటున్నావు కదక్కా! మంత్రి రోజా ఎన్నిసార్లు ప్రోటోకాల్ దర్శనాల పేరుతో స్వామివారిని దర్శించుకున్నారో టీటీడీఛైర్మన్ సుబ్బారెడ్డి బయట పెట్టాలి. వాస్తవాలు ఆయన బయటపెడితే, రోజా అక్కా.. దర్శనాలపేరుతో ఎంత సంపాదించుకుందో తెలుస్తుంది. సాక్షాత్తూ వెంకటేశ్వరస్వామే భయంతో "రోజాను ఆపండిరా...నాయనలారా" అని మొత్తుకుంటున్నాడని ప్రజలంతా చెబుతున్నారు. ఇంకోసారి పిత్రే గిత్రే అంటే జబర్దస్త్ బ్యాండ్ వాయిస్తాం జాగ్రత్త. ఇంకా చాలాచాలా మాట్లాడవచ్చు. కానీ ఇప్పుడు కాదు, నువ్వు, నీ తోటిచెత్తమంత్రులు లోకేశ్ గురించి మాట్లాడితే చాలాచాలా అనాల్సి వస్తుందని గుర్తుంచుకోండి."  అని హెచ్చరించారు.

## బాబాయి హత్య కేసు చేధించడంలో జగన్ విఫలం: జగనాగేశ్వరరెడ్డి



స్వంత బాబాయి హత్య కేసులో గొడ్డలి పోటును, గుండె పాటుగా చిత్రీకరణ చేసిన ఘనత వైఎస్. జగన్ మోహన్ రెడ్డిదేనని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా బి వి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఆనాడు నారాచరిత్ర అని ముద్రిస్తే అప్పుడు మనోభావాలు దెబ్బతినలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈనాడు జగనాసుర రక్త చరిత్ర అని బుక్ లెట్ ముద్రిస్తే అంత భయమెందుకు అని ఎద్దేవా చేశారు. గుండెకు స్టెంట్ వేయించుకొని చికిత్స పొందుతున్న 70 ఏళ్ళ పైబడిన పెద్ద మనిషి వివేకానంద రెడ్డిని 2019 మార్చి 15 రాత్రి 1 గంట నుండి 3 గంటల మధ్య కిరాతకంగా హత్య చేశారు.  తన తండ్రిని హత్య చేసిన హంతకులెవరో తేల్చాలని తన అన్న జగన్మోహన్ రెడ్డిని కోరా, అనుమానితుల పేర్లు కూడా చెప్పానని వివేకా కూతురు డా సునీతా రెడ్డి కోరితే వాళ్ళను ఎందుకు అనుమానిస్తున్నావ్ నీ భర్తే హత్య చేయించి ఉంటాడేమో అని అన్యాయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడారని, స్వతంత్ర దర్యాప్తు సంస్థ ద్వారా విచారణ చేయించాలని సవాల్ చేస్తే సిబిఐ కి ఇస్తే ఏమౌతుంది అవినాష్ రెడ్డి బిజెపి లో చేరుతారు, 11 కేసులకు మరొకటి తోడై 12 కేసులవుతాయి అని తన అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం తనను బాధించిందని పోలీసుల వాంగ్మూలంలో డా సునీతా రెడ్డి తెలిపినట్లు పేర్కొన్నారు.

దాదాపు రూ.లక్ష కోట్ల వ్యయంతో చేపట్టిన ఢిల్లీ-ముంబై జాతీయ ఎక్స్‌ప్రెస్ హైవే పలు విశిష్టతలకు నిలయం. దేశంలోని అతి పెద్దదైన ఈ జాతీయ రహదారిని బిజెపి సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

– గడ్కరీ, కేంద్ర మంత్రి



# నాడు కొనుగోలుదారు, నేడు ఉత్పత్తిదారు

## సైనిక పరికరాల తయారీపై మోదీ



భారతదేశం సొంతంగా ఎగుమతిదారుగా అవతరించడంతో పాటు, మిలటరీ పరికరాల సాంకేతికతలను సరికొత్తగా తయారు చేయడంలో ఉత్పత్తిదారుగా, భాగస్వామిగా ఉండగలదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడ 14వ ఏరో ఇండియాను ప్రారంభించిన మోదీ, 'మేము విధానాలను మారుస్తున్నా' మని అన్నారు. 'ఇంతకుముందు, ఏరో ఇండియాను భారతదేశానికి విక్రయించే' ప్రదర్శనగా పిలిచేవారు. ఈ రంగంలో భారత్‌కు ఉన్న బలానికి ఇది మరింత నిదర్శనం కాబట్టి దాన్ని మార్చా"మని ఆయన చెప్పారు. "మనం కేవలం కొనుగోలుదారు మాత్రమే కాదు, అభివృద్ధి చెందిన దేశాలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నాం. మన సాంకేతికత తక్కువ ఖర్చుతో కూడుకున్నది. విశ్వసనీయమైనది" అని మోదీ అన్నారు. తేజస్ ఫైటర్ జెట్లు, సముద్రంలో ప్రయాణించే విమాన వాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్ మేక్ ఇన్ ఇండియాకు ఉదాహరణలని, టాటా-ఎయిర్‌బస్ ఫ్యాక్టరీ సి 295 విమానాలను ఉత్పత్తి చేయడానికి కర్ణాటకలోని తుమకూరులో కొత్తగా ప్రారంభించిన హెలికాప్టర్ తయారీ కర్మాగారాన్ని ఈ సందర్భంలో ఆయన ఉదహరించారు. 21వ శతాబ్దంలో భారతదేశం ఏ అవకాశాన్ని వదులుకోదని మోదీ విదేశీ, భారతీయ పరిశ్రమలు, పెట్టుబడి దారులతో కూడిన ప్రేక్షకులనుద్దేశించి చెప్పారు. ఇంతకుముందు, భారతదేశం అతిపెద్ద ఆయుధాల దిగుమతిదారని, ఇప్పుడు 75 దేశాలకు ఎగుమతి చేస్తామని, 2022-23 సంవత్సరాల్లో 1.5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 14,000 కోట్లు) ఎగుమతులు జరిగాయని ఆయన చెప్పారు. 2024-25 నాటికి 5 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఒక రంగంగా, వ్యాపారంగా రక్షణ అత్యంత సంక్లిష్టమైనదని, అయితే గత ఎనిమిది నుంచి తొమ్మిదేళ్లలో భారతదేశం ఈ రంగంలో విధానాలను మార్చిందని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం, పెట్టుబడిదారులు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తారని ప్రధాని మోదీ అన్నారు. ఈ అవకాశాన్ని వదులుకోవద్దని భారతీయ ప్రైవేట్ రంగానికి సలహా ఇచ్చారు.

# కొత్త జడ్జీల ప్రమాణ స్వీకారం





సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ అరవింద్ కుమార్ చేత సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సోమవారం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ ఇద్దరు నియామకానికి సంబంధించిన ఉత్తర్వులపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు సుప్రీంకోర్టులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం జరిగింది. గత శుక్రవారం, న్యాయ మంత్రి కిరణ్ రిజిజు ట్విట్టర్‌లోకి వెళ్లి సుప్రీంకోర్టుకు తాజా నియామకాలను ప్రకటించారు. జస్టిస్ బిందాల్ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ కుమార్ సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందకముందే గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. వీరిద్దరి ప్రమాణ స్వీకారంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తు సంఖ్య 34కు చేరింది. ఈ ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 31న కేంద్రానికి సిఫారసు చేసింది.

# స్మార్ట్ సిటీలుగా ముస్తాబవుతున్న వైజాగ్, కాకినాడ

2015లో ప్రారంభించిన స్మార్ట్ సిటీల మిషన్‌లో భాగంగా వచ్చే నెలలోపు 22 నగరాలకు ముస్తాబు పూర్తవుతుంది. 2015 జూన్ 25న నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ఫ్లాగ్‌షిప్ సిటీస్ మిషన్ నాలుగు రౌండ్ల పోటీలో 2016 జనవరి నాటికి వంద నగరాలు ఎంపికయ్యాయి. మిషన్ కింద ఎంపికైన మిగిలిన 78 నగరాల్లో కొనసాగుతున్న ప్రాజెక్టులు వచ్చే మూడు నాలుగు నెలల్లో పూర్తవుతాయని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. భోపాల్, ఇండోర్, ఆగ్రా, వారణాసి, భువనేశ్వర్, చెన్నై, కోయంబత్తూర్, ఈరోడ్, రాంచీ, సేలం, సూరత్, ఉదయ్‌పూర్, విశాఖపట్నం, అహ్మదాబాద్, కాకినాడ, పూణే, వెల్లూరు, పింప్రి-చించ్‌వాడ్ వంటి 22 స్మార్ట్ సిటీలు మార్చి నాటికి అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయి. ఇవి ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్మార్ట్ సిటీస్ మిషన్ కింద వచ్చే నెలలోపు అన్ని ప్రాజెక్టులను పూర్తవుతాయి. ఆయా నగర పౌరులకు మెరుగైన జీవన నాణ్యత, స్వచ్ఛమైన, స్థిరమైన వాతావరణాన్ని అందజేస్తాయని అధికారులు తెలిపారు.

# బాటిల్ నీళ్ల కోసం దళిత విద్యార్థికి బడితపూజ

టేబుల్‌పై ఉన్న మంచినీళ్ల సీసాలోని నీళ్లుతాగాడని ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఒక దళిత విద్యార్థిని స్కూల్ ప్రిన్సిపాల్ బడితే పూజ చేశాడు. 12వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. 11వ తరగతి విద్యార్థి టేబుల్‌పై ఉంచిన బాటిల్‌లోని నీరు తాగినందుకు అతని పాఠశాల ప్రిన్సిపాల్ కొట్టినట్లు పోలీసు అధికారి సోమవారం తెలిపారు. విద్యార్థి టేబుల్‌పై ఉంచిన బాటిల్‌లోని నీటిని తాగాడని, ఆ తర్వాత ప్రిన్సిపాల్ యోగేంద్ర కుమార్, ఆయన సోదరులు అతనిపై కొట్టి, దుర్భాషలాడారని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రామ్ అర్జ్ తెలిపారు. షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద ప్రిన్సిపాల్ సహా ఏడుగురిపై కేసు నమోదు చేశామని, ఈ విషయమై సర్కిల్ అధికారి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

### ఐదేళ్లలో భారత్‌కు 13 బిలియన్ డాలర్ల రష్యా ఆయుధాలు

గత ఐదేళ్లలో రష్యా భారతదేశానికి సుమారు 13 బిలియన్ డాలర్ల ఆయుధాలను సరఫరా చేసింది. న్యూఢిల్లీ 10 బిలియన్ డాలర్లకు మించి ఆయుధాలు, సైనిక పరికరాల కోసం మాస్కోకు ఆర్డరిచ్చిందని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థలు తెలిపాయి. రష్యా నుంచి భారత్ దాదాపు 20 శాతం ఆయుధాలు కొనుగోలు చేసే దేశాల్లో ప్రపంచంలో భారతదేశమే అతిపెద్దది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని న్యూఢిల్లీ స్పష్టంగా ఖండించలేదు. ఇప్పుడు దాదాపుగా ఏడాదిగా నడుస్తున్న యుద్ధాన్ని పరిష్కరించడానికి చర్చలు, దౌత్యం కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

### జమ్మూ కశ్మీర్ డిలిమిటేషన్‌కు సుప్రీం ఓకే

జమ్మూకశ్మీర్‌లో డీలిమిటేషన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. జమ్మూ కశ్మీర్ లో డీలిమిటేషన్ ప్రక్రియను సవాలు చేస్తూ ఇద్దరు కాశ్మీర్ నివాసితులు అబ్దుల్ గనీ ఖాన్, ముహమ్మద్ అయూబ్ మట్టో పిటిషన్లు దాఖలు చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 81, 82, 170, 330, 332, జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 లోని సెక్షన్ 63కు వ్యతిరేకమని పిటిషనర్లు వాదించారు. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 చెల్లుబాటుపై తీర్పు ఇవ్వలేదని న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్,జస్టిస్ ఎఎస్ ఓకాతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు.అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్నిర్మించడానికి డీలిమిటేషన్ కమిషన్‌ను నియమించారు. కేంద్ర పాలిత ప్రాంతంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాలను సిఫారసు చేస్తూ కమిషన్ నివేదికను సమర్పించింది.

### 14 ప్రతిపక్ష పార్టీల నేతల భేటీ

పార్లమెంట్‌లో ఉమ్మడి వ్యూహంపై చర్చించేందుకు 14 ప్రతిపక్ష పార్టీల నేతలు సోమవారం ఇక్కడ సమావేశమయ్యారు. కాంగ్రెస్, ఆర్జేడీ, డీఎంకే, ఎన్సీపీ, జేడీయూ, ఆప్, వామపక్షాల నేతలు పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని రాజ్య సభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో సమావేశమైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అదానీ సమస్యపై ప్రభుత్వంపై దాడి కొనసాగడం, దానిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణకు డిమాండ్ నేప థ్యంలో ఈ సమావేశం జరిగింది. సభా కార్యక్రమాలకు సంబంధించిన అనధికారిక వీడియోను ప్రసారం చేసినందుకుగాను కాంగ్రెస్ సభ్యురాలు రజనీ పాటిల్‌ను రాజ్య సభ మిగిలిన బడ్జెట్ సెషన్ కు సభ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ఈ సమావేశం జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"ఏడాది క్రితం మొదలైన రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మరికొన్నేళ్లు సాగే అవకాశాలున్నాయి. కీలక ప్రాంతమైన డోన్‌బాస్‌పై పూర్తి ఆధిపత్యం సాధించేందుకు రష్యాకు రెండేళ్ల పట్టొచ్చు.

- ప్రిగోజిన్



# టిబెట్, చైనాలకు రైల్వేలైన్

## భారత్ సరిహద్దే హద్దు

లాసా: టిబెట్ అటానమస్ రీజియన్ (టార్) విడుదల చేసిన కొత్త రైల్వే ప్రణాళిక ప్రకారం, చైనా త్వరలో జిన్‌జియాంగ్-టిబెట్లను కలుపుతూ, వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) సమీపంలో, వివాదాస్పద అక్సాయ్ చిన్ ప్రాంతం గుండా ఈ మార్గం ఉంటుంది. గత వారం విడుదలైన టిబెట్ కోసం 'మీడియం నుండి లాంగ్-టర్మ్ రైల్వే ప్లాన్ టార్ రైలు నెట్‌వర్క్‌ను 2025 నాటికి ప్రస్తుత 1,400 కి.మీ నుంచి 4,000 కి.మీలకు విస్తరింపచేయాలని భావిస్తోంది, ఇందులో భారత్,నేపాల్‌తో చైనా సరిహద్దులకు దారితీసే కొత్త మార్గాలు కూడా ఉన్నాయి. కొత్త ప్రణాళికల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైనది జిన్‌జియాంగ్-టిబెట్ రైల్వే, ఇది జి219 రాష్ట్ర రహదారిని విస్తృతంగా అనుసరిస్తుంది. అక్సాయ్ చిన్ మీదుగా జిన్‌జియాంగ్-టిబెట్ రహదారి నిర్మాణం 1962 యుద్ధం వరకు నాయకత్వంలో భారత్-చైనాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. టిబెట్ మొదటి బుల్లెట్ రైలు లాసాను భారతదేశంతో



సరిహద్దుతో కలుపుతుంది. ప్రతిపాదిత రైలుమార్గం టిబెట్‌లోని షిగాట్సేలో ప్రారంభమవుతుంది. నేపాల్ సరిహద్దులో వాయవ్యంగా నడుస్తుంది. ఉత్తరం వైపు అక్సాయ్ చిన్ గుండా వెళ్లి జిన్‌జియాంగ్ లోని హెూటాన్ వద్ద ముగుస్తుంది. ప్రణాళికాబద్ధమైన మార్గం రుటోగ్ గుండా ఎల్ఏసీకి చైనీస్ వైపున ఉన్న పాంగోంగ్ సరస్సు చుట్టూ వెళుతుంది. మొదటి విభాగం, షిగాట్సే నుంచి పఖుక్సో వరకు 2025 నాటికి పూర్తవుతుంది, మిగిలిన లైనప్ హెూటాన్ 2035 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. 2025 నాటికి సిచువాన్-టిబెట్ రైల్వేలోని యాన్ నియింగ్‌చి విభాగం, జిన్‌జియాంగ్-టిబెట్ రైల్వేలోని షిగాట్సే-పఖుక్సో విభాగం, యునాన్‌లోని బోమి-రౌక్ విభాగం సహా అనేక రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం టిబెట్ రైల్వే గొప్ప పురోగతిని చూస్తుందని టార్ డెవలప్‌మెంట్ అండ్ రిఫార్మ్స్ కమిషన్ విడుదల చేసిన ప్రణాళికను ఉటంకిస్తూ రాష్ట్ర మీడియా ఒక నివేదికలో పేర్కొంది. టిబెట్‌లో ప్రస్తుతం మూడు రైల్వే లైన్లు మాత్రమే పనిచేస్తున్నాయి: 2006లో ప్రారంభించిన క్వింగ్‌హై-టిబెట్ లింక్, 2014లో ప్రారంభించిన లాసా-షిగాట్సే రైల్వే, 2021లో ప్రారంభించిన లాసా-నియింగ్‌చి లైన్ వీటిలో ఉన్నాయి. లాసా-నియింగ్చి లైన్ టిబెట్‌కు ఆగ్నేయంగా మరియు భారతదేశపు అరుణాచల్ ప్రదేశ్‌తో సరిహద్దుకు సమీపంలో ఉంది. ఈ రేఖ మరింత తూర్పున సిచువాన్ ప్రావిన్స్ రాజధాని, పశ్చిమ చైనాలోని ప్రధాన ఆర్థిక, సైనిక కేంద్రమైన చెంగ్డు వరకు విస్తరించి ఉంది, రెండు ప్రాంతీయ రాజధానుల మధ్య ప్రయాణ సమయాన్ని 36 గంటల నుంచి 12 గంటలకు తగ్గిస్తుంది. ఇదంతా చూస్తుంటే భారత్ సరిహద్దుపై చైనా తన పూర్తి దృష్టి పెట్టిందని స్పష్టమవుతోంది. గతంలో పలుసార్లు నేరుగా భారత్ భూభాగంలోకే ప్రవేశించేందుకు యత్నించిన చైనా ప్రస్తుతం వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)కి అత్యంత సమీపంలోకి నిత్యం రాకపోకలు సాగించే మార్గాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించడం భారత్‌కు ఎప్పుడూ పక్కలో బల్లెంగానే భావించాలి.

## సైప్రస్ కొత్త అధ్యక్షుడిగా క్రిస్టోడౌలిడెస్



నికోసియా: మాజీ విదేశాంగ మంత్రి నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో సైప్రస్ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, దేశం నుంచి విడిపోయిన టర్కిష్ సైప్రియాట్‌లతో నిలిచిపోయిన పునరేకీకరణ చర్చలను పునరుద్ధరించడానికి, క్యాబినెట్ స్థానాల్లో సగం మంది మహిళలతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 100శాతం బ్యాలెట్లు లెక్కించడంతో అధికారిక ఎన్నికల ఫలితాల ప్రకారం, క్రిస్టోడౌలిడెస్‌కు 51.9% ఓట్లు, ఆమన రన్‌ఆఫ్ ప్రత్యర్థి, అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త ఆండ్రియాస్ మావ్రోయినిస్‌కు 48.1% ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపు పూర్తికాకముందే మిస్టర్ మావ్రోయినిస్ ఓటమిని అంగీకరించారు.

## మూడో అనుమానాస్పద వస్తువు పేల్చివేత



వాషింగ్టన్: కెనడా మీదుగా అనుమాస్పద స్థూపాకార వస్తువును నేలకూల్చిన తరువాతి రోజు అమెరికా ఆదివారం తన గగనతలంలో మరో గుర్తుతెలియని వస్తువును కూల్చివేసింది. మిచిగాన్ రాష్ట్రంలోని హురాన్ సరస్సు మీదుగా గగనతలంలో సుమారు 20,000 అడుగుల ఎత్తులో ఎగురుతున్న గాలిలోని వస్తువును కూల్చివేయడానికి అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఎఫ్-16 ఫైటర్ జెట్ ఏఐఎం 9 ఎక్స్‌ని కాల్చివేసిందని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ బ్రిగ్ జనరల్ పాట్ రైడర్ తెలిపారు. గత శనివారం దక్షిణ కరోలినా తీరంలో అట్లాంటిక్ మహాసముద్రంలో చైనీస్ నిఘా బెలూన్‌ను కూల్చివేసిన తరువాత, ఒక వారంలో గుర్తు తెలియని వస్తువును కూల్చడం ఇది మూడోది. మునుపటి రెండింటిని శుక్రవారం అలస్కాలో, శనివారం కెనడియన్ గగనతలంపై అమెరికా ఫైటర్ జెట్లు కాల్చివేశాయి.

## బంగ్లాదేశ్ అధ్యక్షుడు కానున్న మాజీ న్యాయమూర్తి



ఢాకా: బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో పాల్గొన్న రిటైర్డ్ జడ్జి మహమ్మద్ షహబుద్దీన్ చుప్పును అధికార అవామీ లీగ్ ఆదివారం పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్ చేయడంతో దేశ 22వ అధ్యక్షుడిగా ఎన్నిక నామమాత్రమైంది. రాష్ట్రపతి ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయడానికి గడువు తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు ముగియడంతో షహబుద్దీన్ తదుపరి అధ్యక్షుడిగా అధికారిక ప్రకటన కేవలం లాంఛనప్రాయం. అధ్యక్ష ఎన్నికలపై తమకు ఆసక్తి లేదని దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ సీనియర్ నేతలు తెలిపారు. ప్రధానమంత్రి షేక్ హసీనాకు అత్యంత సన్నిహితుడుగా భావిస్తున్న షహబుద్దీన్ బంగ్లాదేశ్‌కు సుదీర్ఘకాలం పాటు అధ్యక్షుడిగా పనిచేసిన రికార్డును కలిగి ఉన్న అబ్దుల్ హమీద్ స్థానంలో నియమిస్తారు. హమీద్ పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. బంగ్లాదేశ్ అవామీ లీగ్ దేశ 22వ అధ్యక్ష పదవికి ఎండీ షహబుద్దీన్ చుప్పును నామినేట్ చేయాలని నిర్ణయించింది. అవామీ లీగ్ అధ్యక్షురాలు, ప్రధానమంత్రి షేక్ హసీనా నామినేషన్‌ను ఖరారు చేశారు, పార్టీ సీనియర్ నాయకులతో పాటు షహబుద్దీన్ నామినేషన్ సమర్పించడానికి ఎన్నికల కమిషన్‌కు వెళ్లారు. గత రెండు నెలలుగా రాజధాని ఢాకా అధ్యక్ష ఎన్నికలకు అవామీ లీగ్ నామినీపై ఊహాగానాలతో మార్మోగిపోయింది. హసీనాకు సలహాదారు నుంచి అధికార పార్టీ అగ్ర రాజకీయ నాయకుడి వరకు అనేక పేర్లు రౌండ్లు చేశాయి.

## రష్యన్ ప్రైవేట్ ఆర్మీ చేతుల్లోకి ఉక్రెయిన్ గ్రామం

ఉక్రెయిన్‌కు చెందిన క్రాస్నా హెూరా గ్రామాన్ని రష్యాకు చెందిన వాగ్నర్ గ్రూప్ స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు వాగ్నర్ గ్రూప్ వ్యవస్థాపకుడు యెవ్జెనీ ప్రిగోజిన్ ఆదివారం ప్రకటించారు. ఉక్రెయిన్ బఖ్‌ముట్‌కు ఉత్తరం వైపు ఈ గ్రామం ఉంది. బఖ్‌ముట్ నగరంలో నెలల తరబడి యుద్ధం జరుగుతోంది. క్రైవ్ టాప్ మిలిటరీ కమాండర్, వాలెరీ జలుజ్నీ శనివారం మాట్లాడుతూ, ఉక్రెయిన్ బఖ్‌ముత్‌ను పట్టుకోవడం కొనసాగిస్తోందని, దాని చుట్టూ ఉన్న ఫ్రంట్‌లైన్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఈ గ్రామంలో యుద్ధానికి ముందు 600 మంది ఉండేవారు.

## విశ్వాసపాత్రులకు తుపాకీ లైసెన్సులు: జుంటా ప్రభుత్వం

మయన్మార్‌లో సైనిక పాలకులు జుంటాకు విశ్వాసపాత్రులైన వారికి తుపాకీ లైసెన్సులు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ చర్య వల్ల సామాన్య పౌరులకు, సైనికులకు మధ్య పోరు , సాయుధ ప్రతిఘటన ఎదురవుతుందని నిపుణులు భావిస్తున్నారు. సైనిక పాలనలో ఉన్న మయన్మార్ పౌరులు 'దేశానికి విధేయులు' తుపాకీలను తీసుకెళ్లడానికి లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. హెూం మంత్రిత్వ శాఖ నుంచి ఈ పత్రం లీకైంది. 18 సంవత్సరాల వయస్సు పరిమితి, విశ్వసనీయత అవసరానికి అదనంగా భద్రతా ప్రయోజనాల కోసం తుపాకీని ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ పత్రం తిరుగుబాటు నిరోధక సంస్థల సభ్యులు, అధికారికంగా ఏర్పడిన మిలీషియా సభ్యులు, సైన్యం నుంచి పదవీ విరమణ పొందిన వారికి పిస్టల్స్, రైఫిల్స్, సబ్‌మెషిన్ గన్‌లను తీసుకువెళ్లడానికి అనుమతిస్తుంది.

ఆరోగ్యం

చైతన్యరథం

https://www.telugudesam.org/

అమ్మాయి అయినా, అబ్బాయి అయినా శరీరానికి వ్యాయామం అవసరం. మీ విషయంలోనూ ఇది ముఖ్యం. రోజూ ఒక సమయం పెట్టుకుని వ్యాయామం చేయండి.



# ఈ టిప్స్ పాటిస్తే మీ గుండె పదిలం



గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవటం, గుండెజబ్బుల బారినపడకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. గుండెజబ్బులతో బాధపడేవారికి కరోనాజబ్బు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టటం చూస్తున్నదే. కరోనాతో మరణించినవారిలో గుండెజబ్బులు గలవారి సంఖ్యా ఎక్కువగా ఉండటం తెలిసిందే. కానీ గుండెజబ్బుల మీద దశాబ్దాలుగా అధ్యయనాలు సాగుతూనే ఉన్నాయి. జీవనశైలి పరమైన అలవాట్లు గుండె మీద ఎంతగానో ప్రభావం చూపుతాయన్నది ఇవన్నీ స్పష్టంగానే తెలియజేస్తున్నాయి. వాహనాలు, లిఫ్టులు అందుబాటులోకి వచ్చాక శారీరక శ్రమ బాగా తగ్గిపోయింది. వీలైనప్పుడల్లా నడవటం, మెట్లు ఎక్కటం ద్వారా దీన్ని భర్తీ చేసుకోవచ్చు. ఒత్తిడితో గుండె వైఫల్యం, గుండెపోటు ముప్పు పెరుగుతుంది. రోజూ కనీసం 20 నిమిషాల సేపు ధ్యానం చేస్తే ఒత్తిడి పలాయనం చిత్తగిస్తుంది. కార్టిజోల్ వంటి హార్మోన్లు గుండె ఆరోగ్యం దెబ్బతినేలా చేస్తాయి. వ్యాయామంతో ఇలాంటి హార్మోన్ల స్థాయిలు ఉద్ధృతం కాకుండా చూసుకోవచ్చు.



నిద్రలేమితో రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండెజబ్బుకు దారితీస్తుంది. రాత్రిపూట 7-8 గంటలు నిద్రపోతే గుండె ఆరోగ్యమూ పుంజుకుంటుంది. నవ్వటం వల్ల రక్తనాళాలు విప్పారి, రక్తపోటు తగ్గుతుంది. అందువల్ల సమయం దొరికినప్పుడు జోక్స్ చదవండి. నవ్వు తెప్పించే సినిమాలు చూడండి. గుండె కూడా కండరమే. దీనికీ ప్రోటీన్లు అవసరమే. చిక్కుళ్లు, బఠానీలు, చేపలతో పాటు బాదం, పిస్తా వంటి గింజపప్పులు తీసుకోండి. అధిక బరువు గుండెకూ చేటే. బరువు పెరగటం వల్ల గుండె మరింత కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఆహార, వ్యాయామాలతో బరువు పెరగకుండా చూసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండండి. దీంతో మధుమేహం ముప్పు పెరుగుతుంది. మధుమేహానికీ గుండెజబ్బుకూ లంకె ఉందన్న సంగతి తెలిసిందే. అప్పుడప్పుడు యాత్రలకు వెళ్లండి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. ఒంటికి ఎండ తగిలితే విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇవి గుండెకు మేలు చేస్తాయి. తగినంత నీరు తాగండి. ఒంట్లో నీటిశాతం తగ్గితే రక్తం చిక్కబడుతుంది. గుండెజబ్బు గలవారికిది మరింత హాని చేస్తుంది.

## ఆరోగ్య చిట్కాలు


**1** శరీరం కొవ్వుతో నిండి పోయి బరువు పెరిగేవారు అవిసె గింజలకి ప్రాధాన్యం ఇవ్వాలి. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులని పంచే ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.



**2** పెరుగే కదా అని తక్కువ అంచనా వేయొద్దు. జీర్ణశక్తి పెరగాలన్నా, బరువు తగ్గాలన్నా, ప్రొటీన్ అందాలన్నా పెరుగు తినడమే మేలైన మార్గం. ఆరోగ్యానికి ఎంతో మేలు కూడా.



**3** ఆరు గ్రాముల ప్రొటీన్‌తో పాటు వ్యాధినిరోధక శక్తిని పెంచే జింక్, క్యాల్షియం, లూటిన్, జియాంతిన్ వంటివన్నీ పుష్కలంగా అందిస్తుంది గుడ్డు. మసాలాలు వేసి వేపుళ్ల రూపంలో ఉన్న చికెన్‌ని కాకుండా.. మసాలా తగ్గించి సలాడ్ పద్ధతిలో తింటే మంచిది. కండబలం పెరుగుతుంది.



## హెల్ప్ డెస్క్

### నెలసరి సమస్యలను నియంత్రించే ఉసిరి..!



ఉసిరితో ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఉసిరిలో విటమిన్-సి ఎంతో మేలు చేస్తుంది. ఆడపిల్లల్లో నెలసరి సమస్యలు తగ్గించడానికి కూడా ఉసిరికాయ రసం ఎంతగానో తోడ్పడుతుంది. మొటిమల నివారణకు కూడా ఉసిరికాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫేషియల్ చేసుకుంటున్నప్పుడు ఉసిరికాయ పొడిని మిక్స్ చేసి ముఖానికి అద్దుకోవడం వల్ల ఈ సమస్యను నివారించవచ్చు.అయితే ఉసిరిని తగుమాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అనర్థాలు కూడా ఉన్నాయి సుమండీ.. అందుకే ఉసిరిని ఆహారంలో కొద్ది భాగంగానే తీసుకోవాలి తప్పితే.. ఎక్కువగా ఇష్టం వచ్చినట్లు తినకూడదు.

# రాజ్మా చావల్‌తో అధిక బరువుకు చెక్




రుచిలో మేటి..ఆరోగ్యానికి సాటిరాని రాజ్మా చావల్‌ను అందరూ ఎంతో ఇష్టంగా తీసుకుంటారు. ఈ ఫేమస్ పంజాబీ డిష్‌ను పిల్లలు, పెద్దలు అమితంగా ఇష్టపడతారు. రోటీలో ఈ డిష్‌ను ప్రత్యేకంగా భావిస్తుంటారు. ఈ వంటకంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రాజ్మా లేదా కిడ్నీ బీన్స్ ప్రొటీన్‌కు పవర్ హౌస్ కాకుండా వీటిలో మినరల్స్, విటమిన్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో అధిక బరువును నియంత్రించడంతో పాటు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అధిక బరువు, ఊబకాయం ఎన్నో అనారోగ్యాలకు దారితీస్తాయి. రాజ్మాలో ఉండే డైటరీ ఫైబర్ కడుపు నిండిన భావన కలుగుచేయడంతో అదేపనిగా తినడం నిలిపివేస్తారు. దీంతో పాటు బీన్స్ త్వరగా అరగడంతో జీవక్రియల వేగం పెరిగి బరుగు తగ్గుతారు. రాజ్మాలో పుష్కలంగా ఉండే పొటాషియంతో కడుపుబ్బరం, వికారం వంటి ఇబ్బందులనూ అధిగమించవచ్చు. రాజ్మా ఇతర బీన్స్ రకాలు తరచూ తీసుకుంటే క్యాన్సర్ ముప్పునూ తగ్గించవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రాజ్మాతో పాటు బీన్స్‌లో ఉండే పోషకాలు, ఫైబర్లు క్యాన్సర్ వ్యతిరేక కారకాలుగా పనిచేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/


విజయశాంతి ఏ పాత్రనైనా సులభంగా చేయగలరు. శ్రీదేవి డ్యాన్స్ చూస్తే వావ్ అనాల్సిందే. ఇతర హీరోయిన్స్‌తో పోలిస్తే శ్రీదేవితో కలిసి నటించడాన్ని నేను ఎక్కువ ఆస్వాదించా"
– చిరంజీవి





**23**

నందమూరి బాలకృష్ణ నటించిన 'వీర సింహారెడ్డి' సినిమా ఈ నెల 23 నుంచి ఓటీటీలో అందుబాటులో ఉండనుంది.



## ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా: తమన్నా

ఇటీవల 'గుర్తుందా శీతాకాలం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి మెప్పించింది మిల్కీ బ్యూటీ తమన్నా. తన నటన, డ్యాన్స్‌తో ఆకట్టుకునే ఈ అమ్మడు ఇప్పుడు ఇద్దరు అగ్ర హీరోలతో ఆడిపాడడానికి సిద్ధమైంది. 'భోళా శంకర్' సినిమాలో చిరంజీవితో, 'జైలర్'లో రజనీకాంత్ తో ఈ బ్యూటీ నటించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ రెండు సినిమాల గురించి తమన్నా మాట్లాడింది. "రజనీకాంత్ సర్‌తో కలిసి పనిచేస్తానని ఎప్పుడూ ఊహించలేదు. నా కల నిజమైంది. ఆయన్ని సెట్‌లో చూసే రోజు కోసం ఎదురుచూశా. అలాగే చిరంజీవి తో కలిసి నేను 'సైరా నరసింహారెడ్డి' లో నటించాను. ఇప్పుడు మళ్లీ 'భోళా శంకర్' లో నటించే అవకాశం వచ్చింది. ఆయనతో కలిసి డ్యాన్స్ చేయడానికి నేను ఉత్సాహంగా ఉన్నాను" అంటూ తన సంతోషాన్ని పంచుకుంది తమన్నా. ఇక తమన్నా ఈ సినిమాలతో పాటు హిందీలో 'బోల్ చుడీయా', మలయాళంలో 'బాంద్రా' చిత్రాల్లోనూ నటిస్తోంది.



## "ఆర్ఆర్ఆర్' చూసి ఆశ్చర్యపోయా : జేమ్స్ కామెరూన్

అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ గతంలో ఓసారి 'ఆర్ఆర్ఆర్'ను పొగడ్తలతో ముంచెత్తిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ప్రముఖ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "ఆర్ఆర్ఆర్' ఒక అద్భుతం. నేను మొదటిసారి చూసినప్పుడు ఆశ్చర్యపోయాను. గ్రాఫిక్స్ మాత్రమే కాదు కథలో ఉన్న ప్రతి పాత్రను చాలా బాగా చూపించారు. కథ చెప్పడంలో షేక్‌స్పియర్‌ను తలపించారు. ఇక సినిమాలో రామ్ పాత్ర మరో స్థాయిలో ఉంది. రాజమౌళితో వీటన్నిటి గురించి వివరంగా మాట్లాడాలనుకున్నా. కానీ, అతడిని కలిసినప్పుడు సమయం లేక సరిగ్గా మాట్లాడలేకపోయాను. ఈ సినిమా గురించి అతడితో ఇంకా మాట్లాడాలని నేను అనుకుంటున్నాను" అని చెప్పారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.

# మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయం



దక్షిణాఫ్రికాలో జరుగుతున్న పొట్టి ప్రపంచకప్‌లో భారత్ బోణీ కొట్టింది. పాకిస్థాన్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జెమీమా రోడ్రిగ్స్ అర్ధ సెంచరీ(53 నాటౌట్) తో గెలిపించింది. ఫాతిమా సనా వేసిన 19వ ఓవర్‌లో జెమీమా రోడ్రిగ్స్ మూడు ఫోర్లు బాదింది. దాంతో, ఒక ఓవర్ మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించింది. జెమీమా, రిచా ఘోష్ (31) నాలుగో వికెట్‌కు 58 రన్స్ జోడించారు. విరోచితంగా ఆడి జట్టును గెలిపించిన జెమీమ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 149 రన్స్ చేసింది. రాధిక యాదవ్ విజృంభించడంతో ఒక దశలో పాకిస్థాన్ 68 రన్స్‌కే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. 55 బంతుల్లో 7 ఫోర్లతో 68 రన్స్ చేసింది. భారత బౌలర్లలో రాధ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టింది. దీప్తి శర్మ, పూజా వస్త్రకార్ తలా ఒక వికెట్ తీశారు. 150 లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు షఫాలీ వర్మ, యస్తిక భాటియా శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరూ తొలి వికెట్‌కు 31 రన్స్ జోడించారు. అయితే.. నశ్ర సంధు షఫాలీ (33), హర్మన్‌ప్రీత్ కౌర్ (16)లను ఔట్ చేసి ఇండియాను ఒత్తిడిలోకి నెట్టింది. అయితే.. జెమీమాతో జత కలిసిన రిచా స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. సాధించాల్సిన రన్‌రేటు 10 పైనే ఉండడంతో వీళ్లు ధాటిగా ఆడారు. నశ్ర సంధు రెండు వికెట్లు, సాదిక్ ఇక్బాల్ ఒక వికెట్ తీశారు. 93 రన్స్ వద్ద హర్మన్‌ప్రీత్ కౌర్ ఔట్ అయింది. నష్ర సంధు బౌలింగ్‌లో షఫాలీ మిడాఫ్ దిశగా భారీ షాట్ ఆడింది. అందరూ సిక్సర్ అనుకున్నారు. కానీ, అమీన్ చాలా ఒడుపుగా క్యాచ్ పట్టింది.



## రంజీ టైటిల్ పోరుకు సౌరాష్ట్ర, బెంగాల్

ప్రతిష్ఠాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో సౌరాష్ట్ర, బెంగాల్ ఫైనల్‌కు దూసుకెళ్లాయి. కర్ణాటకతో జరిగిన సెమీఫైనల్లో సౌరాష్ట్ర 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులు చేయగా సౌరాష్ట్ర 527 పరుగులతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో కర్ణాటక 234 పరుగులకు ఆలౌట్ కాగా.. 115 పరుగుల లక్ష్యాన్ని సౌరాష్ట్ర 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సౌరాష్ట్ర కెప్టెన్ అర్పిత్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఫైనల్ ఈడెన్ గార్డెన్స్‌లో గురువారం ఆరంభమవుతుంది.

### నేటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా ఉమెన్ x బంగ్లాదేశ్ ఉమెన్
(సా.5.30 నుంచి)

# పాదయాత్రతో వైసీపీకి అంతిమయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే లాక్కోగలిగాడు. నా గొంతును కాదు. నిజం, న్యాయం కోసం పోరాడే నా గొంతు ఆగదు అని లోకేష్ స్పష్టం చేశారు. తనపై 400 కేసులు పెట్టుకోవాలని జగన్ కు ఆఫర్ ఇచ్చారు. లక్ష కోట్లు దోచుకుని జైలు కెళ్లిన జగన్ చంద్రబాబును తిడితే నో రూల్స్, నేను యువత తరపున పోరాడుతుంటే ఎ1 జీవో-1 తెచ్చారు. ఎన్ని జీవోలు తెచ్చినా ఈ లోకేష్ తగ్గడు అని స్పష్టం చేశారు. ఆ జీవోని ఎక్కడపెట్టుకుంటావో పెట్టుకో అని విమర్శించారు.



## ఏం పీకుతారు

నాపై డ్రోన్ ఎగురవేసి ఏం పీకుతావు రఘురామిరెడ్డి?అని లోకేష్ ధ్వజమెత్తారు. నాపై పెట్టే దృష్టి పోలీసుల ఇబ్బందులపై దృష్టి పెట్టండి, వారికి 3 సరెండర్ లీవ్స్ పెండింగులో ఉన్నాయి. ఒక్కో కానిస్టేబుల్‌కు రూ.75 వేలు రావాలి. ఎస్.ఐలకు 90 వేలు రావాలి. సీఐలకు లక్ష రావాలి. టీఏ, డీఏలు, మెడికల్ బిల్లులు 8 నెలలుగా పెండింగులో ఉన్నాయి. మీరన్నా మాట్లాడి మా సమస్యలపై పోరాడండని పోలీసులు చెప్తున్నారు. హోంగార్డులు కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. రఘురామిరెడ్డి ఈ సమస్యలు పరిష్కరించాలి అని లోకేష్ డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు యువతకు 40 వేల పరిశ్రమలు తెచ్చి 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వస్తాయన్నాడు, 25 మంది ఎంపీలను ఇవ్వండి, మోడీ మెడలు వంచుతానన్నాడు. రాజ్యసభ ఎంపీలతో కలిపి 31 మంది ఎంపీలు ఉన్నారు, వారంతా ఏం పీకుతున్నారు అని ప్రశ్నించారు. మోడీని చూస్తే జగన్ రెడ్డి గడగడలాడిపోతున్నారన్నారు. మోడీని చూస్తే జగన్ రెడ్డికి కేసులు తప్ప హోదా గుర్తు రావడం లేదని చెప్పారు. ప్రత్యేక హోదా పేరుతో యువతను నిలువునా మోసం చేసిన వ్యక్తి ఈ జగన్ రెడ్డి అని చెప్పారు. పేదలకు వరమైన విదేశీ విద్య కట్ చేశాడు. 77 జీవో తెచ్చి ప్రైవేట్ యూనివర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రద్దు చేశాడు అని విమర్శించారు. జగన్ వచ్చాక పెంచుకుంటూ పోతా అన్నాడు, అదేవిధంగా గ్యాస్, నూనె, పంచదార, ఉప్పు, ఇంటి పన్ను పెంచుకుంటూ పోతున్నాడని పేర్కొన్నారు. జగన్ రెడ్డిది రాజారెడ్డి రాజ్యాంగం, అయితే తనది అంబేద్కర్ రాజ్యాంగం అని చెప్పారు.

## రైతులకు ఏం చేశారు?

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేశారు. గిట్టుబాటు ధర అందించారు. రాయలసీమకు డ్రిప్ ఇరిగేషన్ తెచ్చారు. పాడి రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చారు. మామిడికి గిట్టుబాద కల్పించారు, అని లోకేష్ వివరించారు. అయితే జగన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. రైతు భరోసాతో ఐదేళ్లకు రూ.30 వేలు మాత్రమే ఇస్తున్నాడు. మామిడి, చెరకు రైతులకు





గిట్టుబాటు ధర లేదు. పాడి రైతులకు ఇస్తానన్న రూ.4 బోనస్ మర్చిపోయాడు అని విమర్శించారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3 స్థానంలో వుందన్నారు. మోటార్లకు మీటర్లు పెడతాం అంటున్నారు. మోటార్లు బిగిస్తే వారికి ఇక ఉరితాడే నని చెప్పారు. రైతు రాజ్యం అని రైతులేని రాజ్యం తెచ్చారని విమర్శించారు. ఉద్యోగులకు చంద్రబాబు ఉన్నప్పుడ పండగలా ఉంది. 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చారు. కానీ జగన్ వచ్చి ఉన్న ఫిట్మెంట్ పీకేశాడు. నెలనెలా జీతం పడటంలేదు. జీతం కోసం ఎదురు చూసే పరిస్థితి తీసుకువచ్చారన్నారు.

## 'సీమ'కు అన్యాయం

రాయలసీమకు ఈ సీఎం అన్యాయం చేస్తున్నాడు. ఒక్కసాగు నీటి ప్రాజెక్టైనా పూర్తి చేశాడా.? ఒక్క పరిశ్రమైనా తెచ్చాడా.? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా.? అని లోకేష్ ప్రశ్నించారు. చిత్తూరులో పెద్దపరిశ్రమ అమర్ రాజాను తెలంగాణ తరిమేశాడు. దీంతో 10 వేల ఉద్యోగాలు పోయాయి. అంబానీతో మాట్లాడి తిరుపతికి తీసుకొచ్చిన రిలయన్స్ తెలంగాణకు తరిమాడు. దీంతో మరో 50 వేల ఉద్యోగాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమ్మయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 62 మంది చనిపోయారు. వాళ్లకు ఇప్పటికీ న్యాయం చేయలేదన్నారు. హంద్రీనీవాకు రూ.100 కోట్లు ఖర్చ చేస్తే పూర్తవుతుంది. దాన్ని కూడా వదిలేశాడన్నారు.

## పీకుడే పీకుడు

జగన్ సీఎం అయ్యాక అన్నా క్యాంటీన్ పీకాడు, చంద్రన్నబీమా, చంద్రన్న కానుకలు పీకాడు. బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు పీకేశాడు అని లోకేష్ విమర్శించారు. సొంత బాబాయిని చంపిన వ్యక్తిని ఏమనాలి? సైకోనే అనాలి. తల్లి, చెల్లిని బయటకు తరిమినోడ్ని సైకోనే అంటారు అని ఆయన ధ్వజమెత్తారు. ఆయన సైకో అవ్వడంతో పాటు జిల్లాకొక సైకోను తయారు చేశాడని ఆరోపించారు. ఎర్రచందనం, మైనింగ్, జిల్లాలో జరిగే అన్ని అవినీతి కార్యక్రమాల్లో ఈ చిత్తూరు సైకో పెద్దిరెడ్డి ఉంటాడని చెప్పారు.

## జబర్దస్త్ ఆంటీ

చిత్తూరు సైకో పెద్దిరెడ్డికి పోటీగా నగరిలో డైమండ్ పాప తయారైందని లోకేష్ తెలిపారు. జబర్ధస్త్ ఆంటీ అని రోజా కోరిక మేరకు పిలుస్తున్నా. ఈ జబర్దస్థ్ ఆంటీ నాకు చీర గాజులు ఇస్తానంది. చీర గాజులు వేసుకున్నవాళ్లు చేతకాని వాళ్లా.? నువ్విచ్చే చీర, గాజులు తీసుకురా, మా అక్క చెల్లెళ్లకు ఇచ్చి కాళ్లు మొక్కుతా అని పేర్కొన్నారు. నగరికి రానప్పుడు రోజా పరిస్థితి ఏంటి.? అధికారంలోకి వచ్చాక పరిస్థితి ఎలా మారింది. ఇప్పుడు బెంజ్ కారు, ఊరూరా ఒక విల్లా. చెప్పులు పట్టుకోవడానికి ఒక ఉద్యోగి. ఈమె బీచ్ లో నడిస్తే చెప్పులు మోయడానికి మరో ఉద్యోగి అని విమర్శించారు. అయితే నగరి ప్రజలకు మిగిలింది మాత్రం గంజినీళ్లు,కన్నీళ్లే అని ఆవేదన వ్యక్తం చేశారు. విజయపురం మండలం, శ్రీహరిపురం, కోశలనగరం, పాతార్కాడు గ్రామంలో రోజా డైరెక్షన్ లో గ్రావెల్ తవ్వి పక్క రాష్ట్రానికి పంపిస్తున్నారు. ఒక్క పాతార్కాడు నుండి రోజుకు 50 టిప్పర్లు తోలుతున్నారు. వడమాలపేట మండలం కాయం రెవెన్యూలో పేదలకు పట్టాలు ఇచ్చే ప్రాంతంలోనూ గుట్టను చదును చేసి అక్కడున్న మట్టిని అమ్ముకున్నారు. అని ఆరోపించారు. పాదిరేడులో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సుమారు 400 ఎకరాలు సేకరించారు. ఒక్కో రైతుకు ఎకరాకు రూ.19 లక్షల నుండి రూ.20 లక్షల పరిహారం అందిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ.2.50 లక్షల వసూలు చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే గ్రానైట్, గ్రావెల్ క్వారీ యజమానులు 40 శాతం వాటా ఇవ్వాలని బెదిరించడంతో వారు కూడా పరారయ్యారన్నారు. నగరి నియోజవర్గంలోని ఐదు మండలాలను విభజించి సొంత కుటుంబ సభ్యులకు అప్పగించారని చెప్పారు. వడమాలపేట, నిండ్ర, పుత్తూరును అన్న రాంప్రసాద్ రెడ్డికి, విజయపురం మండలాన్ని కుమారస్వామిరెడ్డికి, నగరి మండలాన్ని భర్త సెల్వమణి తమ్ముడికి పంచేశారు అని చెప్పారు. రోజా భర్తతో కలసి నగరికి ఐదురుగురు షాడో



ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. ల్యాండ్ కబ్జాలు జబర్దస్త్ గా చేస్తున్నారని చెప్పారు. కోసలనగరం వద్ద 30 ఎకరాలు, వడలమాటపేట టోల్ గేటు వద్ద 55 ఎకరాలు, వైజాగ్ రిషికొండ వద్ద ఎకరా కబ్జా చేశారని ఆరోపించారు. రోజాకు ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్ వెళ్లడంపై ఉన్న ఇష్టం, ఇక్కడి మరమగ్గాల వారిపై లేదు. ఇక్కడ చేనేతలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు.? అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే 300 యూనియట్లు ఉచిత కరెంట్ ఇస్తాం అన్న హామీ, నేతన్న నేస్తం కింద ఇస్తామన్న డబ్బులు ఏమయ్యాయి.?అని ప్రశ్నించారు.

## అధికారంలోకి రాగానే

టీడీపీ అధికారంలోకి వచ్చాక గాలేరి-నగరిని పూర్తి చేస్తాం. నిరుద్యోగులకు మన నగరిలోనే ఇండస్ట్రియల్ పార్కు ద్వారా ఉద్యోగాలు కల్పిస్తాం. అని లోకేష్ హామీ ఇచ్చారు. బాబు అంటే బ్రాండ్..జగన్ అంటే జైలు. చంద్రబాబును చూస్తే పరిశ్రమలు వరుస కడతాయి. నగరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది అని చెప్పారు. చేనేత కార్మికులకు పక్క రాష్ట్రంతో ధీటుగా 500 యూనిట్ల ఉచిత విద్యుత్. అగ్నికులు క్షత్రియులకు కుల సర్టిఫికేట్లు ఇబ్బంది లేకుండా ఇప్పిస్తామన్నారు. కంత్రీ జగన్ అందరికీ ఫోన్లు చేస్తున్నాడు. లక్షకోట్లు దోచిన జగన్ దగ్గర ఏమీ లేకపోవడం ఏంటి.? అని ప్రశ్నించారు. భారతి సిమెంట్, సాక్షి టీవీ, పత్రిక, ప్యాలెస్ లు ఎవరివి.? నాకేమీ లేవంటాడు అని విమర్శించారు. భయపడి అందరికీ ఫోన్లు చేస్తూ, నాకెవరూ లేరు అంటున్నాడన్నారు. ప్రజలు ఒంటరివాళ్లు అయ్యారు. జగన్ సీఎం అయ్యాక ప్రజలు పేదవాళ్లు అయ్యారు. జగన్ సీఎం అయ్యాక రాష్ట్రం వెనకబడింది. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చున్నవాళ్లే బాగుపడ్డారు. అని వివరించారు. 2019లో రాష్ట్రం డిపోయిందన్నారు. అందరూ కలసి టీడీపీని గెలిపించుకోవాలి అని పిలుపునిచ్చారు. నగరి నియోజవర్గంలో రెండు సార్లు టీడీపీ గెలవలేదు. మళ్లీ మనం ఇక్కడ గెలవాలి. కష్టపడి పనిచేయాలి. ఉత్సాహవంతుడు గాలి భానుప్రకాష్ ఉన్నాడు. దీవించి, మంచి మెజార్టీతో గెలిపించండి. నగరిలో అభివృద్ధి చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. రాబోయేది టీడీపీ ప్రభుత్వమే అని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



# యువగళం జైత్రయాత్ర



యువనేత నారా లోకేష్ యువగళం 18వరోజు పాదయాత్ర నగరి నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానుల కోలాహలం నడుమ సోమవారం సాయంత్రం ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు చిన రాజకుప్పం శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్





ఆఫ్ ఇంజనీరిగ్ అండ్ టెక్నాలజీ ఎదుట ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పెద్దఎత్తున హాజరయ్యారు. యువనేత లోకేష్ కు నగరి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పుత్తూరు శివార్లలో భారీ గజమాలతో యువనేతను నగరి నియోజకవర్గ కార్యకర్తలు సత్కరించారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో కార్యకర్తల కేరింతల నడుమ ఉత్సాహంగా సాగింది. పాదయాత్రకు వచ్చిన జనంతో జాతీయ రహదారి కిటకిటలాడి ట్రాఫిక్ జామ్ అయింది. పుత్తూరులో చిన్నపిల్లలనుంచి వృద్ధులవరకు యువనేతకు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. వందలాది పోలీసులు డేగకళ్లతో పాదయాత్రను అనుసరిస్తూ ఎవరెవరూ హాజరవుతున్నారనే విషయమై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం చేరవేస్తున్నారు.





చినరాజకుప్పంలో యువనేతను సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య కలసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. పుత్తూరులో లోకేష్ ను హాస్టల్ విద్యార్థినులు లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పద్మావతినగర్ వద్ద పాదయాత్ర సత్యవేడు నియోజకవర్గంలో ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు మహిళలు ఎదురేగి హారతులిస్తూ నీరాజనాలు పలికారు. సత్యవేడు నియోజకవర్గం నారాయణవరం చేరుకునే సరికి రాత్రి 10గంటలైనా జనం రోడ్లవెంట బారులు తీరి యువనేత రాకకోసం వేచిచూశారు.





**నీళ్లు అడిగితే ఇల్లు ఎవరు కట్టుకోమన్నారని రోజా కసిరారు!**

**-కృష్ణకుమార్, 19వ వార్డు, పుత్తూరు**

మేము  పుత్తూరు పరిధిలోని 19వ వార్డులో నివాసం ఉంటున్నాము. మా ఇల్లు కొంచెం కొండ ప్రాంతంలో ఉంటాయి. తాగడానికి మంచినీళ్లు ఉండవు. నీటి సౌకర్యం కల్పించండని మంత్రి రోజాను అడిగితే.. మిమ్మల్ని అక్కడ ఇల్లు ఎవరు కట్టుకోమన్నారని ఎదురు ప్రశ్నించారు.  మరి మా ఓట్ల అడగడానికి  వచ్చినప్పుడు ఆ కొండ ప్రాంతం ఎత్తినప్పుడు గుర్తులేదా?

